


# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 24-11-2025 పేజీలు : 17


# కూటమిలో ముదురుతున్న ముసలం

7వ పేజీలో





- విశాఖలో కూటమి నేతల మధ్య మనస్పర్ధలు..!
- అన్నిటా తామై వ్యవహరిస్తున్న టిడిపి నేతలు
- జనసేన నేతలకు తగ్గుతున్న ప్రాధాన్యత
- వార్డు అభివృద్ధి నిధులలో జనసేన కార్పొరేటర్ లకు మొండి చేయి అంటూ గోగ్గోలు
- అంతర్గతంగా పెరుగుతున్న విభేదాలు
- అధిష్టానికి తలపాటు గా ఇరు వ్యవహారం..!

## ఏయూ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా 'విశాఖ తరంగ్'..




**విశాఖ సిటీ : నవంబర్ 23 : మేజర్‌న్యూస్:** ఎన్‌సిసి డే వేడుకల భాగంగా ఎన్‌సిసి గ్రూప్ విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో 'విశాఖ తరంగ్ 2025' ను విజయవంతంగా నిర్వహించారు, క్రమశిక్షణ, ప్రతిభ మరియు దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించే ఉల్లాసభరితమైన మరియు స్ఫూర్తి దాయకమైన అద్భుతమైన ప్రదర్శనలు కనువిందు చేశారు.

(తరువాయి 3వ పేజీలో)

# విశాఖ పోలీసులకు మరో సవాల్!!

- అటు కనకమహాలక్ష్మి అమ్మ వారి ఉత్సవాలు
- మరొకపక్క అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్

3 లో



# అనంతుని సాక్షిగా టిడిపిలో భగ్గుమన్న విభేదాలు..?



- అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వచ్చిన ఎంపీ భరత్ కు ఘోర అవమానం..!
- ఎంపీ కార్యక్రమానికి హాజరుకాని మండల టిడిపి నాయకత్వం
- గంటా-భరత్ మధ్య విభేదాలే ముఖ్య కారణమా?
- అధిష్టానం దృష్టి పెట్టకపోతే పార్టీకి తీవ్ర నష్టం
- ఎంపీ తీరు నచ్చకపోవడంతోనే బహిష్కరణ అంటున్న నేతలు..?

2వ పేజీలో

# రైవాడ జలాశయం లో పడవ బోల్తా

- ముగ్గురు మృతి.. ఒకరు సురక్షితం

7 లో

# దేవరపల్లిలో భూ మాయం..!

- తహాశీల్దార్ కనుసన్నల్లోనే కనికట్టు..!
- దళితుడి డి పట్టా భూమి ఇతరులకు దారాదత్తం
- దళితుడి సాగే అని గ్రామ పెద్దలు రాసిన లేఖ బుట్టదాఖలు చేసిన తహాశీల్దార్..!!



2వ పేజీలో

# కనక మహాలక్ష్మి అమ్మ వారి మార్గశిరమాసోత్సవాలు

3 లో

# దేవరపల్లి లో భూ మాయ..!

**భూ బదలాయింపు వెనుక మర్మం తహశీల్దార్కే ఎరుక...? సర్వే నెం 583/4 లో ఖాతా నెంబరు 100588 లో 0.72 సెంట్ల భూ రికార్డ్ తారుమారు..? జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే అవినీతి బట్టబయలు**

**విశాఖ సిటీ, నవంబర్ 23, మేజర్న్యూస్:** భూ మాయ మహా మాయ... భూమి ఎక్కడున్నా... యే మూలన ఉన్నా దాని విలువే వేరు. ప్రస్తుత పరిస్థితుల్లో భూములు రెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. సగటు మనిషికి నడుబాటులో లేనంత ఎత్తులో రేట్లు ఉన్నాయి. యే మూలన చూసినా ఎకరం 50లక్షలు దాటి ఉంది. బంజరు భూములు అయినా దాని రేటు దానికి పలుకుతుంది. ఇంతక ముందు నగరంలో ఉండే మాయగాళ్లు, కేటుగాళ్లు నేడు గ్రామాల్లో కూడా తయారయ్యారు. ఒళ్ళు ఒంగని... దమ్మిడికీ పనికి రాని వ్యక్తులు రియల్ వేషం వేసుకుని గ్రామాల్లో తిరుగుతున్నారు. రాత్రికి రాత్రి కోటేశ్వర్లు అయిపోవాలనే ఆశతో అమాయకులను బుట్టలో వేస్తున్నారు. భూ సంబంధి అధికారులను సైతం భ్రమలు కల్పిస్తున్నారు. వీరి మాయలో పడి రికార్డుల టెంపరింగ్ కు పాల్పడుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇలా పని పాటు లేని భూ బ్రోకర్లు కొంతమంది దేవరపల్లి ఏరియాలో పెచ్చరిల్లిపోతున్నారు. పేదల సాగులో ఉన్న బంజరు భూములు సైతం కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులకు అధికమొత్తంలో లంచాలు ఆశచూపి వారి అండదండలతో కబ్జాలకు తెగబడుతున్నారు. ఈ కోవకు చెందినదే నేటి కథనం. అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలానికి చెందిన ఓ దళితుడి ఆవేదన ఆక్రందన. జిల్లా అధికారులు తన అవినీతిపై దృష్టి సారించరని ధీమాయో ఏమో కానీ బరి తెగించి మరీ దేవరపల్లి మండలం రెవెన్యూ అధికారులు లంచలమత్తులో తూగుతున్నారు. దేవరపల్లి మండలం కె ఎం పాలెం గ్రామం ఎస్సీ కులానికి చెందిన భూమి లేని నిరుపేద కణితి దండెసుకి ప్రక్క ఉన్న ముసిడిపల్లి గ్రామ రెవెన్యూలో సర్వే నెంబరు 583/4 లో ఖాతా నెంబరు 100588 తో 0.72శెంట్ల సీలింగ్ భూమికి డి పట్టా ప్రభుత్వం ఇచ్చింది. పట్టా పొందిన దండెసు 2020 కరోనా సమయంలో మరణించారు. మృతునికి అర్జున రావు అనే వారసుడు ఉన్నాడు. మృతుడు పట్టా పొందిన నాటి నుండి మరణం వరకు పై భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగించాడు. అయన వారసుడు కుటుంబ పరిస్థితులు అనుకూలించక భూమిని నాలుగు సంవత్సరాలు దున్నలేదు. పై భూమి దేవరపల్లికి వచ్చిపోయే ప్రధాన రహదారినీ ఆనుకొని ఉండటంతో ఆ గ్రామానికి చెందిన భూ బ్రోకర్ కి గోవింద... గోవిందా... అనిపించింది. ఈ భూమికి దగ్గరలో కబ్జా దారునికి, ఆయన బంధుమిత్రులకు ఇప్పటికే రెండు మూడు షాపులు ఉన్నాయి. ఈ స్థలాన్నికూడా కబ్జా చేసి తన గుప్పిట్లో పెట్టుకుంటే మరో రెండో షాపులు కట్టి సొమ్ముచేసుకోవచ్చనే ఆశతో ఉన్నాడు. అంతే తడువుగా కబ్జాకు తెర తీశాడు. ఇంకేముంది దేవరపల్లి రెవెన్యూ అధికారులతో మాట్లాడుకోవడం కబ్జాకు గ్రీన్ సిగ్నల్ తీసుకోవడం భూమి లోపలకి దౌర్జన్యంగా గుండాలతో ప్రవేశించించడానికి పథకం రచించాడు. విషయం తెలుసుకున్న దండేసు వారసుడు భూమి సాగుచేయడం మొదలు పెట్టాడు. కబ్జాకు స్కెచ్ గీసిన భూ బ్రోకర్ తన అనుయాయులతో వచ్చి దళితుడి పై దాడికి ప్రయత్నించారు. పోలీసులకు పిర్యాదు చేయడంతో ప్రాథమిక విచారణ జరిపి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కణితి దండేసుకు ఎల్ సీసీ రికార్డ్ తో అన్లైన్ 1బి అడంగల్ రికార్డ్ ఉన్నప్పటికీ కబ్జాదారులతో ముందే రెవెన్యూ అధికారులు చేతులు కలపడంతో కబ్జాదారునికి భూమికి సంబంధించి ఒక్క కాగితం ముక్క లేనప్పటికీ వారికి అనుకూలంగా దళితునికి వ్యతిరేకంగా చకచకా నివేదికలు తయారైపోతున్నాయి. డి పట్టా భూమి సాగులో ఉన్న అమాయక దళితుడికి అన్యాయం చేయడానికి దేవరపల్లి మండలం రెవెన్యూ అధికారులు ఒడికట్టుకున్నారు. భూమి నీదే కదా అంటూ తహశీల్దార్ ఓదార్చుతూ తడి బట్టతో అర్జునరావు గొంతుకోవడానికి తహశీల్దార్ సిద్ధపడిపోయారు. పై సమస్యపై తహశీల్దార్ తో విశాఖపట్నం అంబేద్కర్ భవన్ వైస్ ఛైర్మన్ వెళ్ళి మాట్లాడినప్పుడు కూడా భూమి దండేసుదేనని చెప్పి దెండేసిది కాదని వాదించడం వెనుక మర్మమేమిటో తహశీల్దార్ చెప్పాలని అడుగుతున్నారు. సాగుదారుని బుకయించి తప్పుడు విచారణ నివేదికలు తయారు చేసి ఆ గ్రామంలో ఉన్న అగ్రకుల భూ బ్రోకర్ కు కట్టబెట్టే ప్రయత్నంలో దేవరపల్లి తహశీల్దార్ నిమగ్నమై ఉన్నారు. దళితుడికి అన్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు సిద్ధం పడుతున్నారని ఆ గ్రామ పెద్దలు ఆరోపణలు చేస్తున్నారు.

### కబ్జా వెనుక చిత్ర విచిత్రాలు..!!

ఎక్కడైనా కబ్జా చేసినా,చేయాలనుకున్నా ఒక వ్యక్తి ఉంటాడు. కానీ పై భూమి విషయంలో అనేక విచిత్రమైన సంఘటనలు కనిపిస్తాయి. పై భూమినీ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తి ముసుడిపల్లి గ్రామంలో పెద్దమనిషిగా చాలామనిఅవుతూ... చుట్టుప్రక్కల భూములు క్రయ విక్రయాలు చేస్తూ ఉంటాడు. ఈ కబ్జా దారునీతో వస్తున్న కొంతమంది వ్యక్తులు వేరువేరు కులాలకు చెందిన వారు ఉన్నారు. వీరంతా దండేసు భూమి తమదంటే తమదని వాదిస్తున్నారు. ఇలా వాదించిన వ్యక్తులను దేవరపల్లి తహశీల్దార్ భూమికి సంబంధించిన డాక్యుమెంట్ ఏముంది. ఎస్సీ వ్యక్తికి చెందిన భూమి నీకు ఎలా వచ్చింది... ఒకే గ్రామానికి చెందిన పలు కులాలకు చెందినవారికి ఎలా చెందుతుందో ఒక్క సారి అంటే ఒక్కసారికూడ విచారించలేదు. కబ్జా రాయుడు వివిధ కులాలుకు చెందిన వ్యక్తులను పురమాయించి దళితుడిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జారాయుడికి అనుకూలంగా 100% తహశీల్దార్ వ్యవహరిస్తున్నారని కె ఎం పాలెం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### భూ రికార్డ్ :

కణితి దండేసు పేరున ఎల్ సీసీ రిజిష్టర్ తో పాటు ప్రస్తుతం ఆన్ లైన్లో 1బి కణితి దండేసు పేరున కొనసాగుతుంది. 1బిలో దండుకు బదులు గణేష్ అని అచ్చు తప్పు పడింది. అచ్చు తప్పును సరిచేసి వారసుడు అర్జునరావు పేరున పట్టా దారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని దరఖాస్తు చేస్తే ఇదే తహశీల్దార్ తిరస్కరించారు. కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తుల వద్ద పై భూమికి సంబంధించిన ఒక్క రికార్డ్ లేనప్పటికీ వారికి దఖలు పర్చేవిధంగా రెవెన్యూ అధికారుల వాదనలు వినిపిస్తున్నాయి. దండేసుకు సంబంధించిన భూ రికార్డ్ సమాచార చట్టంలో తీసుకున్నవి కాబట్టి అవి రికార్డ్ గా పరిగణించమని తహశీల్దార్ వాదించడం విడ్డూరం. రెవెన్యూ రికార్డ్, సమాచార హక్కు చట్టం, నైతిక విలువలపై వారికి ఉన్న అవగాహణ ఏపాటిదో ఈ సందర్భంగా అర్థం అవుతుంది. తాము యిచ్చిన రికార్డ్ నే రికార్డ్ కాదు అనే బలమైన వాదనలు వినిపించడం వెనుక తహశీల్దార్ ఉద్దేశ్యం ప్రజలకు అర్థం కావాలి. పై భూమికి ఖాతా నెంబరు 100588గా ఉంది. అసలు పట్టా లేకుండా ఖాతా నెంబరు యెలా వచ్చిందో చెప్పమని దళిత సంఘాల నాయకులు అడిగితే తహశీల్దార్ సమాధానం చెప్పడం లేదు. ఎపి ఎస్సైన్మెంట్ చట్టం, కోనేరు రంగారావు, పున్నయ్య కమిషన్ సిఫార్సులను దేవరపల్లి తహశీల్దార్ లక్ష్మీ దేవి పక్కన పెట్టి తన సొంత చట్టం అమలు చేయడంపై జిల్లా కలక్టర్ పూర్తి స్థాయి విచారణ జరపాలని, ప్రభుత్వ భూమిని రక్షించాలని, నిరుపేద దళితుడికి న్యాయం చేయాలని కె ఎం పాలెం గ్రామస్థులు కోరుతున్నారు. నిదేవరపల్లి మండలం రెవెన్యూ అధికారులు అవినీతిపై గత కొంత కాలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంచె చేను మేస్తే పిల్ల గట్టున మేస్తుందా అని సామెత. ఇటివలే అలమండ గ్రామ రెవెన్యూ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. మిగిలిన అధికారుల పాపం పండే రోజు కూడా దగ్గరలోనే ఉంటుందని ప్రజలు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. తహశీల్దార్ నిజాయితీగా ఉంటే అవినీతి ఎందుకు జరుగుతుంది. యెలా జరుగుతుంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దండేశు భూమి దారాదత్తం విషయంలో జిల్లా కల్కటర్, ఎసిబి అధికారులు దృష్టి సారించాలని బాధితుడు కోరుతున్నాడు.

# అనంతుని సాక్షిగా టిడిపిలో భగ్గుమన్న విభేదాలు



**పద్మనాభం, నవంబర్ 23, మేజర్న్యూస్:** ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలలో పాల్గొనడం చేత నవంబర్ 19వ తేదీన జరిగిన శ్రీ అనంతపద్మనాభ స్వామి దీపోత్సవానికి రాలేకపోయానని, అందువలన ఆదివారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చినట్లు విశాఖపట్నం లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి భరత్ తెలిపారు. ముందుగా శ్రీ అనంత పద్మనాభ స్వామి కొండమీదకు నిర్మించిన ఘాట్ రోడ్డు మార్గాన వెళ్లి స్వామివారిని దర్శించుకుని, అనంతరం శ్రీ కుంతీ మాధవ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి పిఎల్ఎన్ రాజు, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాంజనేయులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి కొండమీదకు ఘాట్ రోడ్ నిర్మాణం చాలా సుందరంగా నిర్మించారని, ఈ ఘాట్ రోడ్డు నిర్మాణం వలన భవిష్యత్తులో భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎంపి వెంట విశాఖపట్నం టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి వచ్చారు. ఇదిలా ఉండగా అనంతుని సాక్షిగా తెలుగుదేశం పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి.

### ఎంపీ కార్యక్రమానికి హాజరుకాని మండల టిడిపి నాయకత్వం

పార్టీకి ఎనలేని సేవలు అందించిన మాజీ లోక్ సభ సభ్యులు ఎంవివిఎస్ మూర్తి మనవడు, నందమూరి బాలకృష్ణ స్వయాన అల్లుడు, నారా లోకేష్ తోడల్లుడు అయినటువంటి ప్రస్తుత విశాఖపట్నం లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి భరత్ పద్మనాభంలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వచ్చినప్పుడు స్థానిక ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు, జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ వెన్ని బంగారు నాయుడు, బుగత రాము మినహాయించి,మండల నాయకత్వం ఎవరు కూడా హాజరు కాకపోవడంతో స్థానికంగా ఉన్న టిడిపి కార్యకర్తలు ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది. పద్మనాభ మండలానికి దూరంగా ఉన్నటువంటి ఆనందపురం, భీమిలి మండలానికి సంబంధించిన చాలామంది టిడిపి కార్యకర్తలు ఎంపి భరత్ కార్యక్రమానికి హాజరయ్యారు కానీ, స్థానికంగా ఉన్న నాయకులు ఎవరూ కూడా హాజరుకాలేదు. సాక్షాత్తు ఎంపీ కార్యక్రమానికి మండల నాయకులు డుమ్మా కొట్టడంతో స్థానికంగా ఉన్న కార్యకర్తలలో గందరగోళ పరిస్థితి నెలకొంది.



### గంటా-భరత్ మధ్య విభేదాలే ముఖ్య కారణమా?

2024 ఎలక్షన్ తర్వాత భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, విశాఖపట్నం లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి భరత్ మధ్య విభేదాలు ఉన్నట్లు చాలా రోజుల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే దీనికి నిదర్శనంగా పద్మనాభం మండల పర్యటనకు వచ్చినటువంటి ఎంపీ కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి ముఖ్య నాయకులు ఎవరూ కూడా హాజరుకాకపోవడంతో గంటా-భరత్ మధ్య విభేదాలు ఉన్నట్లు తేటతెల్లమైంది. చాలా కాలం నుండి అంతర్గతంగా ఉన్న విభేదాలు ఒక్కసారిగా బయటపడినట్లు స్థానికంగా ఉన్న పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా స్థానికంగా ఉన్న మండల నాయకులు ఎవరూ కూడా ఎంపీ కార్యక్రమానికి హాజరవ్వొద్దని ఎమ్మెల్యే ఆఫీస్ నుండి సమాచారం వచ్చినట్లు చర్చించుకుంటున్నారు. కాదని ఎవరైనా ఎంపీ కార్యక్రమానికి హాజరైనట్లయితే వాళ్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు నిలిపివేస్తామనే సంకేతాలు కూడా వచ్చినట్లు తెలుస్తుంది. మండలంలో పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరైనప్పుడు, ఎంపీ కార్యక్రమానికి హాజరైనటువంటి కార్యకర్తలకు ప్రాముఖ్యత లభించదని చెప్పి మండల నాయకత్వం ఎవరూ కూడా హాజరుకాకుండా చేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

### అధిష్టానం దృష్టి పెట్టకపోతే పార్టీకి తీవ్ర నష్టం

శ్రీ అనంత పద్మనాభ స్వామి దర్శనం నిమిత్తం పద్మనాభం మండల పర్యటనకు వస్తున్న లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి భరత్ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఎంపి ఆఫీస్ నుండి మండల నాయకులకు సమాచారం అందినప్పటికీ, ఎవరూ హాజరుకాలేదు. తెలుగుదేశం పార్టీ కి సంబంధించి మండలంలో ఏ కార్యక్రమం నిర్వహించిన, శాసనసభ్యులు, మిగిలిన నాయకులు ఎవరైనా మండల పర్యటనకు వచ్చినప్పుడు అన్ని గ్రూపులలో సమాచారం అందించే వారిని, కేవలం గంటా-భరత్ మధ్య ఉన్న విభేదాల కారణం చేతనే మండలంలో ఉన్న కార్యకర్తలకు ఎటువంటి సమాచారం అందించలేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ తన సొంత పనులు నిమిత్తం ప్రయాణంలో ఉండడం చేత ఆయన ఎంపీ గారి కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కోరాడ రమణ అనుచరులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న ఇటువంటి విభేదాలపై అధిష్టానం దృష్టి పెట్టకపోతే, పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉన్నట్లు కార్యకర్తలు, అభిమానులు భయోందనలకు గురవుతున్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు



**ఆరిలోవ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సపై అవగాహన కల్పించడానికి భారీ సమ్మిట్‌ను పలువురు డాక్టర్స్ నగరంలోని నోవా టెల్ హోటల్ లో జ్యోతి ప్రజ్వలన తో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ డా. శివశంకర్ దలై న్యూరో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్ చీఫ్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్‌కు సంబంధించి అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు, కొత్తగా వచ్చిన వైద్య సాంకేతికతలు, వాటిని ఎలా ఉపయోగించాలి అన్న అంశాలపై ఈ సమ్మిట్‌లో విస్తృతంగా చర్చించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుండి 350 మంది సీనియర్ మరియు జూనియర్ డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.బ్రెయిన్ స్ట్రోక్‌ను ఫాస్ట్ పద్ధతి ద్వారా సమయానికి గుర్తించి వెంటనే హాస్పిటల్‌కు తరలించడం అత్యంత ముఖ్యమని డా. దలై అన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఉదయ్ ఎస్. లిమాయి, డా. మాథ్యూ చరణ్, డా. అరవింద్ వర్మ దాట్ల తదితర సీనియర్ న్యూరాలజిస్టులు పాల్గొని తమ సలహాలు, సూచనలు ఇచ్చారు.

## నేడు అంబలం పూజ ను విజయవంతం చేయండి

**- స్వాములు కోడి బోయిన అప్పలరాజు, శివ**



**ఆరిలోవ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు , సంజయ్ గాంధీ కాలనీ , శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వాములు కోడి బోయిన అప్పలరాజు, శివకుమార్ ఆర్థిక సాయంతో సోమవారం రాత్రి 7 గంటల నుంచి వేదమంత్రాల మధ్య , అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు స్వామి అప్పలరాజు, శివ తెలిపారు. అయ్యప్ప స్వాములు, భక్తులందరూ అందరూ విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అంబ లం పూజను విజయవంతం చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సీతారాం స్వామి, కోడి బోయిన అప్పలరాజు స్వామి, బోని దిలీ స్వామి,రాపాల గోవింద్ స్వామి,శివకుమార్ స్వామి, కృష్ణ స్వామి తెలిపారు.

## కనక మహలక్ష్మి అమ్మ వారి మార్గశిరమాసోత్సవాలు

**విశాఖ సిటీ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో వెలసిన శ్రీ కనక మహలక్ష్మి అమ్మవారి మార్గ శిర మాసొస్తవంలో బాగంగా ఆదివారం శ్రీ చక్షనవావర్నార్చన, లక్ష్మీహోమం, వేదపారాయణ, సప్తశతి పారాయణ, మహావిద్యాపారాయణ, పూర్ణాహుతి నిర్వహించుట జరిగినది. విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పాడ్యమినీ పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం మార్గశిరమాసం సందర్భంగా శుక్రవారం నుండి ఆదివారం వరకు అష్టదళ పద్మారాదన, సహస్ర తుటసి పూజ, ఆయుష్ హోమం, లక్ కుంకుమార్చన మరియు కుంకుమ పూజలు విలుపుదల చేయడమైనది. మార్గశిరమాసోత్సవము సేవలు మార్గశిర పంచామృతాభిషేకం లక్ష్మీవారం రూ.10,000/ మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో పందొమ్మరాభిషేకం రూ. 3.000/- మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో క్షీరాభిషేకం రూ.1,116/- మరియు మార్గశిర విశిష్ట దర్శనము టిక్కెటు రూ.500/- ముందుగా ఆన్ లైన్ వెబ్ సైట్ www.aptemples.org 200 వాట్సాప్ గవర్నెన్స్ 30 9552300009 చేసుకొనవచ్చునని తెలియ జేయడమైనది.మార్గశిరమాసం ఉత్సవముల సందర్భంగా దర్శనముల ఎంట్రీ మార్గముల వివరములు రూ.500/- దర్శనం,రూ.200/- దర్శనం,టౌన్ కొత్త రోడ్డు నుండి మొదలఉంటుంది. రూ. 100/- దర్శనం రీడింగ్ రూమ్ ధర్మ దర్శనం విక్టోరియా ఆసుపత్రి (గోషా ఆసుపత్రి) వైపు (ప్రోటోకాల్) పి.అర్.ఒ కార్యాలయం నుండి మొదలవుతుంది. చెప్పులు భద్రప్రచుకోను స్థలములు:- కొత్త రోడ్ , రీడింగ్ రూమ్,విక్టోరియా ఆసుపత్రి (గోషా ఆసుపత్రి)

**సాంస్కృతిక కార్యక్రమం:-**సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నేటి సాయంత్రం 7:00 గంటల నుండి 8.00 గంటల వరకు టి. ఆనంద్ కుమార్, (రాజబాబు) వారిచే మిమిక్రి నిర్వహించుట జరిగినది.

**ప్రసాదం కౌంటర్:-**భక్తుల సౌకర్యార్థం శ్రీ అమ్మవారి ప్రసాదం భక్తులకు విక్రయించుటకు కౌంటర్లను శ్రీ అమ్మవారి దేవస్థానం పార్కింగ్ ప్రదేశం నందు-2, బురుజుపేట అవుట్ గేట్ వద్ద -2 మరియు కొత్త రోడ్డులో ఒక్కటి ఏర్పాటు చేయడమైనది..

# పెందుర్తి పోలీసుల చొరవ తో బాధితుడు కి ఆసరా..



**పెందుర్తి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో బీహార్ రాష్ట్రానికి చెందిన ఇందుల కుమార్ 28..అనే యువకుడు పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో స్వల్ప గాయాలతో అలాగే భాష తెలియక, నిరాశ్రయుడిగా తిరుగుతూ ఉన్నట్టు గుర్తించారు.పెట్రోలింగ్ పోలీసులు ఆదివారం మధ్యాహ్నం గుర్తించారు.పోలీసులప్రాథమిక విచారణలో, అతను బీహార్ నుండి తన ఊరి వారితో కలిసి రాజమండ్రికి కూలి పనికి వెళుతూ ట్రైన్ ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు పడిపడి చిన్నపాటి గాయాలు కావడంతో మార్గమధ్యంలో ఇరుక్కుపోయినట్టు చెప్పాడు.దీనితో పెందుర్తి సీఐ కె.వి సతీష్ కుమార్ కు పెట్రోలింగ్ సిబ్బంది జరిగిన విషయాన్ని తెలియపరిచారు.సీఐ సతీష్ ఆదేశాలతో అతనికి తక్షణ సహాయం అందించి, రక్షణార్థం పెందుర్తి లోయలా ఓల్డేజ్ హోమ్‌లో తాత్కాలికంగా ఆశ్రయం కల్పించారు.అనంతరం, అతని పూర్తి వివరాలను సేకరించి, కుటుంబ సభ్యులను సంప్రదించి, వారిచే వచ్చిన తర్వాత సురక్షితంగా వారికే అప్పగించారు.భాష రాక, అనాధలాగా తిరుగుతున్న అతనికి పెందుర్తి పోలీసు సిబ్బంది చూపిన మానవతా దృక్పథం, సేవాభావాన్ని అతని కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు. పెందుర్తి పోలీసు స్టేషన్ సిబ్బంది చూపిన ఈ చర్య, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.పెందుర్తి పోలీసుల పనితీరు సీపీ హర్షం వ్యక్తం చేశారు.

# ఏయూ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా ‘విశాఖ తరంగ్ 2025..

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ మరియు హెచ్‌క్యూ ఈస్టర్న్ నావల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్, వివిఎస్ఎం గౌరవ అతిథిగా ఈ కార్యక్రమంకు హాజరయ్యారు.ఆర్మీ,నేవీ, ఎయిర్ ఫోర్స్ నుండి పెద్ద సంఖ్యలో సీనియర్ రక్షణ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 200 మంది ఎన్‌సిసి క్యాడెట్‌లు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డ్రిల్,నేపథ్య ప్రదర్శనలు అవగాహన విభాగాలతో ఆకట్టుకున్నాయి.వారి క్రమశిక్షణ, సమకాలీకరణ మరియు శక్తి 1100 మందికి పైగా క్యాడెట్‌లు, తల్లిదండ్రులు,ఏఎన్‌ఓఎస్,సిటీఓ లు, అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులతో కూడిన ప్రేక్షకుల నుండి పదేపదే ప్రశంసలు అందుకున్నాయి.తన ప్రసంగంలో,ముఖ్య అతిథి క్యాడెట్‌లను అభినందించారు.అనంతరం ప్రదర్శించిన వృత్తి నైపుణ్యాన్ని ప్రశంసించారు. యువ నాయకత్వం, అనుభవపూర్వక అభ్యాసానికి ఇటువంటి సహకారాలు అందించే విలువను నొక్కిచెప్పారు, ఆంధ్ర యూనివర్సిటీ, ఎన్‌సిసి మరియు ఇండియన్ నేవీ మధ్య భవిష్యత్ భాగస్వామ్యాలను ఏర్పరచడంలో తన ఆసక్తిని కూడా తెలియజేశారు. గౌరవ అతిథి, వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్, వివిఎస్ఎం, తన సొంత ఎన్‌సిసి ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఇంత అద్భుతమైన, స్ఫూర్తిదాయకమైన మరియు దోషరహితంగా నిర్వహించబడిన ఎన్‌సిసి ప్రదర్శనను తాను ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. క్యాడెట్‌ల ప్రేరణ మరియు డ్రైవ్‌కు తాను ఎంతగానో పులకించిపోయానని, అసాధారణమైన నాణ్యత మరియు ప్రభావాన్ని కలిగిన ఈ కార్యక్రమాన్ని అందించినందుకు ఎన్‌సిసి గ్రూప్ విశాఖ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యువ నాయకత్వం, జాతీయ స్వభావం మరియు సమాజ నిబద్ధత యొక్క ఎన్‌సిసి గ్రూప్ విశాఖపట్నం వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ విశాఖ తరంగ్ 2025 ఒక చిరస్మరణీయమైని అన్నారు.

# విశాఖ పోలీసులకు మరో సవాల్..!!

- **మేరీ మాత పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు**
- **సిఐఐ సదస్సు విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పోలీసులు**
- **ముఖ్యమంత్రి సైతం విశాఖ పోలీసుల పనితీరుపై హర్షం**
- **ఇప్పుడు వరుసగా మూడు కార్యక్రమాలకు బందోబస్తు ఏర్పాట్ల విషయంలో సవాల్**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఐఐ సదస్సు విజయవంతంలో విశాఖ పోలీసులు కీలకపాత్ర పోషించారు.గతంలో విశాఖలో జరిగిన జాతీయ అంతర్జాతీయ సదస్సు,లు సమావేశాలు కూడా విజయవంతం చేసిన చరిత్ర విశాఖపట్నం.అయితే నేడు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు అలాగే మేరీమాత పండుగ అదే విధంగా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహణ ఉండటంతో భద్రతపై విశాఖ పోలీసులు దృష్టి సారించారు.ఒక విధంగా చెప్పాలంటే వరుసగా మూడు కార్యక్రమాలు పోలీసులకు సవాల్ అని చెప్పవచ్చు.శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మాసోత్సవాలు సుమార్గ నెల రోజులపాటు కొనసాగుతాయి. విశాఖ జిల్లా నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి వస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా రోజుకి కనీసం రెండు వేల నుంచి పదివేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంటుంది.ఉత్సవాల చివరి వారం అయితే భక్తుల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది.ఈ చివరి వారంలోనే లక్షలాది మంది భక్తులు రావడం జరుగుతుంది.ఈ సమయంలోనే కొద్దిపాటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటుంది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించినప్పటికీ కూడా సమస్యలు రావడం జరుగుతూ ఉంటుంది క్యూలైన్లలో తొక్కిసలాట, కుమ్ములాట ఉంటాయి. దీనికి తోడు ఆ పరిసర ప్రాంతాలలో రహదారులు ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. ఇవన్నీ పోలీసులకు ఒక సవాల్ గా ఉంటుంది. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఎటువంటి టెన్షన్ లేకుండా తన మార్కు తో ఈ కార్యక్రమాలు విజయవంతం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాయించినీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. భద్రత ఏర్పాట్లు కూడా తీసుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా డిసెంబర్లో వరుసగా రెండు కార్యక్రమాలు విశాఖలో జరగనున్నాయి. అందులో డిసెంబర్ 6న అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఒకటి కాగా, మేరీమాత పండగ. డిసెంబర్ 6న మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్ - సౌతాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఈ మ్యాచ్కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈనెల 28 నుంచి జొమాటో యాప్ ద్వారా సుమారు 22 వేల టికెట్లను ఆన్లైన్ ద్వారా విక్రయించనుంది. డిసెంబర్ 4న ఇరుజట్లు విశాఖ వస్తున్నాయి. ఐదో తేదీన ప్రాక్టీస్ సెషన్ జరుగుతుంది. ఆరవ తేదీన మ్యాచ్ కొనసాగుతుంది. ఈ మ్యాచ్ను వీక్షించేందుకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున విశాఖకు తరలి రానున్నారు. అలాగే కొంతమంది సెలబ్రిటీలు ఈ మ్యాచ్ ను వీక్షించేందుకు వస్తున్నారు. మ్యాచ్ నిర్వహణ కారణంగా మధురవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉంది. అలాగే అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు కూడా లేకపోలేదు. దీంతో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు, అలాగే మ్యాచ్ నిర్వహణ సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు,రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది.అలాగే క్రికెట్ అభిమానులకు తగిన పార్కింగ్ స్థలం ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.క్రికెట్ మ్యాచ్ కు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.అదేవిధంగా డిసెంబర్లో పాత నగరంలో జరగనున్న మేరీ మాత పండుగ సంబంధించి భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ పండగ సందర్భంగా ఒకరోజు ముందే ఇతర ప్రాంతాల నుంచి భక్తులు నగరానికి చేరుకుంటారు.మేరీ మాత కొండ పరిధిలో ఉంటూ అక్కడే వంటలు చేసుకుని నిద్రిస్తారు. మరుసటి రోజు పండుగలో పాల్గొంటారు.కొంతమంది పండగ రోజు ఉదయాన్నే బయలుదేరి వస్తారు. ఇతర జిల్లాల నుంచి ఈ కొండకు ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు ఏర్పాటు చేస్తుంది.సుమారు మూడు నుంచి ఐదు లక్షల మంది వరకు భక్తులు మేరీ మాత పండగకు వచ్చే అవకాశం ఉంది. ఆరోజు కూడా తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది.వన్ టౌన్ ఏరియా నుంచి పూర్ణ మార్కెట్, టర్నర్ చౌల్ట్రీ వరకు రద్దీ ఎక్కువగా ఉంటుంది.ఇప్పటికే నిర్వాహకులు పండగ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.గతి యాడదు కంటే ఈ ఏడాది మరింత ప్రతిష్టాత్మకంగా మీరే మాత పండుగను నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నారు.లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే ట్రాఫిక్ రవి ఏర్పడకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు కూడా రంగంలోకి దిగి ట్రాఫిక్ నియంత్రించేందుకు సిద్ధంగా ఉన్నారు.విశాఖ సిపి ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పోలీసు శాఖ పరంగా సన్నద్ధంగా ఉన్నారు.




## రాజుపేట గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా శాత జయంతి మహెూత్సవాలు



**బొబ్బిలి, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజుపేట గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి మహెూత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని భక్తులు,యువకులు కలిసి తీసుకున్న ప్రత్యేక చర్యలతో కార్యక్రమం శోభాయమానంగా సాగింది. ఉదయం ప్రత్యేక పూజలు, భజనలు, సత్సంగం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కూడా పాల్గొని సత్యసాయి సేవ భావనను మరొకసారి ప్రతిపాదించారు.

# నగరపంచాయతీలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

### – ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, నవంబరు 23, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ దిశా దశ మార్చడానికి రూ.రెండు కోట్లు నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు. నగరపంచాయతీలో 10,12, 16 వార్డుల్లో రూ.85 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రహదారులు, డ్రైయినేజీ నిర్మాణాలకు ఆదివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి హయాంలో నిర్లక్ష్యానికి గురైన నగరపంచాయతీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కాలువులు, డ్రైనేజ్‌లు, తాగునీటి సదుపాయం, నివశించడానికి ఇళ్లు లేవని ప్రభుత్వానికి విన్నవించామని చెప్పారు. నగరపంచాయతీ అభివృద్ధికి మునిసిపల్ శాఖ మంత్రి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రూ.2 కోట్లు 20 వార్డులకు రూ.10లక్షల చొప్పున పంపిణీ చేశామని చెప్పారు. నిధులు మంజూరై ఏడాది గడిచిందని, స్థానిక సమస్యలు, సకాలంలో టెండర్ ప్రక్రియ పూర్తి కాలేకపోవడం వల్ల పనులు ఇప్పుడు ప్రారంభించామని చెప్పారు. ఏడో వార్డులో పనులు పూర్తయ్యాయని చెప్పారు. మిగతా వార్డుల్లో పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు గత ఏడాది రూ.39 లక్షలు, ఈ ఏడాది 39 లక్షలు నిధులు మంజూరయ్యాయని వీటిని సక్రమంగా వినియోగిస్తామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం నగరపంచాయతీలో పేదలకు కొండపై నివాసయోగ్యం కాని స్థలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి మోసం చేసిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని వీటికోసం రూ.27 లక్షలు నిధులు కావాలని కోరాం. వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. నగరపంచాయతీలో యువతకి జీవనోపాధికల్పించడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. 21 ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, జనసేన నాయకులు ఎంఎం నాయుడు, జనా ప్రసాద్, అప్పికొండ రవి, గంటా సతీష్, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి కల్యాణ్, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, కౌన్సిలర్లు నరవ రామలక్ష్మి, లెంక హైమావతి, పాండ్రింకి సత్యవతి, జనా సంధ్యారాణి, నాయకులు నల్లి చంద్రశేఖర్, తుమ్ము నారాయణమూర్తి, నల్లి శ్రీను, అదపాక చిన్న, పాల్గొన్నారు.

#### తుఫాన్ అనిశ్చితితో వరి

## రైతులు గుండెల్లో గుబులు



**బాడంగి, నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రత పెంచుకుని తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తుఫాన్ దిశ, ప్రభావం ఇంకా స్పష్టంగా తెలియకపోవడంతో బాడంగి మండలంలోని వరి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోత దశకు చేరుకున్న వరి పంటపై భారీ వర్షాలు, ఈదురుగాలుల ముప్పు భారమై రైతుల మనసుల్లో గుబులు పుట్టిస్తోంది. అనిశ్చిత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంట నష్టాన్ని తప్పించుకునేందుకు రైతులు పలు జాగ్రత్త చర్యలు చేపట్టడం ప్రారంభించారు. వరి కోతలు వాయిదా వేసుకోవడం మరి కొంతమంది రైతులు బాగా పండిన వరి చేను కోత పనులను వేగవంతం చేయడం, కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో నిల్వ చేయడం, తడిసే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో తాత్కాలిక రక్షణ ఏర్పాట్లు చేయడం వంటి చర్యల్లో రైతులు నిమగ్నమయ్యారు. వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికలు రైతుల్లో అప్రమత్తత పెంచగా, రాబోయే రెండు మూడు రోజులు కీలకమని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

## సత్యసాయి బోధించిన విలువలు ప్రతీ ఒక్కరూ పాటించాలి

### – "మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ"



**గుర్ల, గరివిడి, నవంబర్ 23మేజర్ న్యూస్ :** సత్య సాయి బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ పాటించి ఆయన స్ఫూర్తికి మార్గదర్శకులు కావాలని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం రామేశ్వర కాలనీలోశ్రీ సత్య సాయి బాబా కోవెలలో భజన మండలి సమితి ఆధ్వర్యంలో 100వ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్ల మెంటు సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మి పాల్గొని శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొత్స ఝాన్సీ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 'మానవ సేవే మాధవ సేవ' అనే సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని, ఆయన బోధించిన ప్రేమ, దయ, సేవ అనే విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని ఉద్ఘాటించారు. పేద విద్యార్థులకు, నిస్సహాయులకు సత్యసాయి సమితి ద్వారా అందిస్తున్న నిస్వార్థ సేవలను, ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలో సాయిబాబా ఆశయాలకు అనుగుణంగా చేస్తున్న కార్యక్రమాలను ఆమె కొనియాడారు.కాలనీ ప్రజలు ఐకమత్యంతో ఉంటూ, సాయిబాబా చూపిన మార్గంలో నడిచి సమాజానికి సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసాల విశ్వేశ్వరరావు, వాకాడ శ్రీనివాసరావు, ఎలకల అప్పలనాయుడు వైస్ సర్పంచి బమ్మిడి, వల్లి రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని పరుగులు పెట్టిద్దాం..

### – నాణ్యతలో రాజీ పడొద్దు

### – చాకివలస రోడ్డును పరిశీలించిన జనసేన నాయకులు





**భోగాపురం, నవంబర్ 23: మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నాణ్యతకు పెట్టింది పేరుగా ఉండాలని ఎమ్మెల్యే భర్త, జనసేన నేత లోకం ప్రసాద్ సూచించారు. ఆదివారం మండలంలోని చాకివలస ప్రధాన రహదారికి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. క్లస్టర్ ఇంచార్జ్ పల్లంట్ల జగదీష్ తో కలసి పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి పనిలో నాణ్యత విషయంలో రాజీపడొద్దని, ఒక పని చేసామంటే భవిష్యత్తు తరాలకు గుర్తుండిపోయేలా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పడాల శ్రీనివాసరావు, గుండపు సూరిబాబు, వరుపుల సుధాకర్, సత్యనారాయణ, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొబ్బిలిలో సత్యసాయిబాబా వందవ జన్మదినోత్సవ వేడుకలు

**బొబ్బిలి, నవంబరు 23, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పూల్ బాగ్ రోడ్డు ఉన్న సత్యసాయిబాబా ఆలయంలో ఆదివారం బాబా వందవ జన్మదిన మహా ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఓంకారం,



సాయిబాబాకు విశేష పూజలు, నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గత నాలుగు రోజుల నుంచి ఆలయంలో ప్రతీరోజూ సత్యసాయిబాబా భజనలు, పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం ఆలయ నిర్వాహకులు బెవర అప్పలస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయిబాబా జన్మదినం సందర్భంగా పేదలకు దుప్పట్లు, రైస్ పేకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబా భక్తులు, సేవకులు మాట్లాడుతూ సత్యసాయిబాబా ఎంతోమంది పేదలకు సేవ చేశారని, ప్రేమ, శాంతి, ధర్మం ఆయన అభిమతాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో పునరంకితం కావాలని కోరారు. అలాగే సాయిబాబా ఆలయంలో అన్నసమారాదన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఓపికగా వింటూ.. సమస్యలు ఒడ్డుకు చేరుస్తూ..!

**– వినతులు స్వీకరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, నవంబరు 23, మేజర్‌న్యూస్:** అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం నాడు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకున్నారు. వ్యక్తిగతంగా అర్జీలు స్వీకరించి వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు చరవాణి ద్వారా పరిష్కారాన్ని సూచించారు. పలువురు వికలాంగులు కేంద్ర మంత్రిని కలసి వినతులు ఇచ్చేందుకు రాగా.. వారిని వారి వాహనం వద్దే కలసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి,



వ్యవసాయ సంబంధ ఇబ్బందులు, జిల్లా లో నెలకొన్న పలు సమస్యలు అర్జీల రూపంలో కేంద్ర మంత్రి వద్దకు రాగా.. అవి పరిష్కారం అయ్యే దిశగా ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను మంత్రి అదేశించారు.

# తీర్థయాత్రలకు వెళుతూ మృత్యు ఒడిలోకి

**- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన తూఫాన్ వాహనం**
**- నలుగురు మృతి, ఆరుగురుకి గాయాలు**
**- ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**
**- గతంలో ఆ ఘటనా స్థలంలో ఇదే తరహా ప్రమాదం**









**కోటబొమ్మాళి, నవంబరు 23, మేజర్‌న్యూస్:** తీర్థయాత్రలకు వెళుతూ మృత్యువు గుడిలోకి చేరుకున్న ఘటన మండలంలోని ఎత్తురాళ్లపాడు వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారి పై ఆదివారం వేకువజామున సుమారు రెండున్నర గంటల సమయంలో జరిగింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం మార్గాడి, బొప్పడ, కజారి తదితర గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందగా, ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. కోటబొమ్మాళి ఎస్సై వి. సత్యనారాయణ తెలిపిన సమాచారం మేరకు మధ్యప్రదేశ్ కు చెందిన పది మంది బంధువులు డ్రైవర్ తో కలిసి తూపాన్ వాహనంలో ఈ నెల 10న తీర్థయాత్రలకు బయలుదేరారు. ఒడిశాలోని పూరీ, దైవ దర్శనం చేసుకుని, శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వెళు తుండగా కోటబొమ్మాళి మండలంలోని ఎత్తురాళ్లపాడు సమీపంలో జాతీయ రహదారి వద్ద సర్వీస్ రోడ్డులో ఆగి ఉన్న లారీని, మీరు ప్రయాణిస్తున్న తూఫాన్ వాహనం ఆదివారం వేకువజాము సుమారు రెండున్నర గంటల సమయంలో బలంగా ఢీ కొట్టింది. దీంతో విజయ్ సింగ్ తోమర్ (65), బూరె సింగ్ పవర్ (60), ఖుశియల్ సింగ్ (65), తో పాటు సంతోష్ బాయ్ (60) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే డ్రైవర్ సునీల్ సింగ్ పటేల్ తో పాటు మరో ఐదుగురు సీరాబాయి పటేల్, సావిత్రిబాయి, సుమన్ భాయ్, సంతోషి బాయ్, శకుంతల తోమర్ గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న కోటబొమ్మాళి ఎస్సై వి. సత్యనారాయణ, సిబ్బందితో కలసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోటబొమ్మాళి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను నరసన్నపేట ఏరియా



ఆసుపత్రికి చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో తరలించారు.

**– ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ**

ఆదివారం ఉదయాన్నే ఘోర రోడ్డు ప్రమాదాన్ని తెలుసుకున్న శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, డి.ఎస్.పి లక్ష్మణరావు, సిఐ శ్రీనివాసరావుతో కలసి స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి, సంబంధిత అధికారుల నుండి వివరాలను సేకరించారు. క్షతగాత్రులకు అందిస్తున్న వైద్యసేవలపై సమాచారం తీసుకుని, అవసరమైన అన్ని సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి పూర్తి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

**– గతంలో కూడా ఇదే తరహా ప్రమాదం**

గతంలో కూడా ఇదే తరహ ప్రమాదం ఆ ఘటన స్థలములో జరిగింది. కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఒక కుటుంబ సభ్యులు కారు ఆపడంతో, వేకువజామునే కూరగాయల వ్యాను ఢీ కొట్టి తండ్రి కూతురు మృతిచెందిన ఘటన మళ్లీ పునరావృతం అయిందని అనడంలో సందేహం లేదు. ఇటువంటి ప్రమాదాలు తరచూ ఇక్కడ జరగడంతో సమీప గ్రామస్తులు భయాందోళనలకు గురి అవుతున్నారు.

# మరణించిన కార్యకర్త కుటుంబానికి జనసేన అండ

**- 5 లక్షల రూపాయలు అందించిన నాగబాబు**

**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం మాకివలస గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త రావడ ఉదయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జనసేన పార్టీ తరపున ఉదయ్ కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల పరిహారాన్ని జనసేన పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఆదివారం అందజేశారు. ఉదయ్ కుటుంబానికి, జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, క్రియాశీలక కార్యకర్తగా పార్టీ కార్యకలాపాల నిర్వహణలో పాలుపంచుకున్న ఉదయ్ మరణానికి పార్టీ పెద్దలు సంతాపం తెలిపారు. కుటుంబానికి సంబంధించిన ?5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త బీమా మొత్తాన్ని జనసేన పార్టీ ఎమ్మెల్సి కొణిదెల నాగబాబు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ జనసైనికులు జితేంద్ర,శ్రీను,అసిరినాయుడు పాల్గొన్నారు.








# సత్యసాయి బాట అనుసరణీయం

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** కిళ్ళాం గ్రామంలో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక వేడుకలలో భాగంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిధిగా హాజరై,భగవాన్ సత్య సాయిబాబా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూభగవాన్ సత్యసాయి బాబా మానవతా సేవకు ప్రతీక. ఆయన బోధనలు సమాజాన్ని నడిపించే శక్తి కలిగినవని ప్రేమ, సేవ, నమ్మకం అనే మూడు మూలసూత్రాలు ఆయన మనకు అందించిన అమూల్యమైన వరాలని, మనం సమాజ సేవలో ముందుండాలి” అని, సత్య సాయి సేవ మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని, సమాజ సేవలో తమ వంతు సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ,మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , యూనిట్ ఇంచార్జి యాళ్ళ వేణుగోపాలరావు , సర్పంచ్ రవ్వ బోడి రామన్న , ఉప సర్పంచ్ పోట్నూరు సత్యనారాయణ , తహాశీల్దార్ , ఎంపీడీవో , సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, సత్య సాయి బాబా భక్తులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిని కలిసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు



**శ్రీకాకుళం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ ఎపి.ఆర్. ఎస్. ఎ. రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు శ్రీకాకుళం విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార, మార్కెటింగ్, వెటర్నరీ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను నిమ్మాడ లో వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినారు. అదేవిధంగా భారత విమానయాణ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును శ్రీకాకుళం లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు, డిప్యూటీ కలెక్టర్లు సంఘం తరుపున పి.వేణుగోపాలరావు, టి.వేణుగోపాలరావు, జిల్లా రెవెన్యూ సర్వీసుల సంఘం తరుపున కె. శ్రీరాములు, బి.వి.వి.యెన్.రాజు, పి.శ్రీనివాసరావు, మురళీధర్ నాయక్, ఎస్.గణపతి రావు, జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరుపున డి. రాజేష్, పి. రాంజీ, జి.డిల్లేశ్వరరావు, జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం తరుపున సురేష్, రామారావు, త్రినాథ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్-19 టీకా పనితనం పై బహు పరిశోధనలు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వ విద్యాలయం లో పి.జి చదువుతున్న ఒక విద్యార్థుల బృందం గత రెండున్నర సంవత్సరాలుగా కోవిడ్-19 టీకా పనితనం పై బహు పరిశోధనలు చేసి,ఇటీవలే కరోనా వైరస్ కోవిడ్-19 టీకా నుండి తప్పించుకొనే ఒక నూతన విధానాన్ని కనుగొన్నారు. టీక్యాబ్స్ - ఇ ప్రయోగశాల వ్యవస్థాపకులు ప్రొఫెసర్ రవికిరణ్ యేడిది ఈ విద్యార్థుల బృందాన్నికి మార్గదర్శకత్వం వహించారు. ఈ నూతన ఆవిష్కరణలను గురించి మాట్లాడుతూ కరోనా వైరస్ స్పైక్ ప్రోటీన్ లో కొన్నీ భాగాలు అస్థిరత్వం కలిగి ఉండడం వలన అవి ఘనపదార్థాలుగా కాకుండా క్షణిక కాలం పాటు ద్రవ స్థితిలోకి పరివర్తనం చెందుతాయని అందువలన మనం తీసుకున్న కోవిడ్-19 టీకా ప్రభావం తో శరీరం లో ఉత్పత్తైనా ప్రతిరోధకాలు అయోమయ పరిస్థితిలో వైరస్ ను నిరోధించే సామర్థ్యాన్ని కోల్పోతాయి అని ప్రొఫెసర్ రవికిరణ్ యేడిది చెప్పారు. తన బృందం లోని విద్యార్థులందరూ అహర్నిశలు కష్టపడి ఈ విజయాన్ని సాధించారని ప్రొఫెసర్ రవికిరణ్ గర్వం గా చెప్పారు. ముఖ్యంగా



మణికంఠ సోడసాని ఏం ఫార్మ అభినవ్ గ్రంధి ఫార్మ డి నిహారిఖ మూకల ఏం ఎస్ ఈ జాహ్నవి చింతలపాటి ఏం ఎస్ ఈ, మాధురి విస్సాప్రగడ ఏం ఎస్ ఈ, వరుసగా బయోఫీసిక్స్, కంప్యూటర్ సిములేషన్స్, మోలెక్యూలర్ బయాలజీ , బయోకెమిస్ట్రీ మరియు జీన్ క్లోనింగ్ ప్రయోగాలు చెయ్యగా మధుమిత అగ్గున్న ఏం ఎస్ పలు సాఫ్ట్వేర్ పద్ధతులను ఈ ప్రయోగాలు తో జోడించడం జరిగింది. ఈ తరహా బహుళ విభాగ సమ్మేళన పరిశోధనల వలన ఇటువంటి ఫలితాలను సాధించటమేకాక ఇటీవల ప్రతిష్టాత్మక ఎల్సేవియర్ అంతర్జాతీయ శాస్త్రీయ పత్రిక బి బి ఏ లో ప్రచురించటం జరిగింది. భవిష్యతులో కోవిడ్-19 టీకా సమర్థతను పెంచడానికి కృత్రిమమేధా మరియు క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సాంకేతిక రంగాలను బయోటెక్నాలజీతో కలిపితే కానీ సాధ్యం కాకపోవచ్చునని ప్రొఫెసర్ రవికిరణ్ యేడిది అన్నారు. ఈ నూతన ఆవిష్కరణను సాధించినందుకు ప్రొఫెసర్ రవికిరణ్ ను మరియు ఆయన విద్యార్థి బృందాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ అభినందించారు.

# గొట్టిపల్లిలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు



**ఆనందపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామంగొట్టిపల్లి లో గల శ్రీ సత్యసాయిబాబా ఇంటిగ్రేడ్ సేవా మందిరంలో ఆదివారం శ్రీ సత్య సాయి సేవా సంస్థలు విశాఖపట్నం జోన్ గొట్టిపల్లి భజన మండలి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జరిగాయి. వేకు వ జామున నగర సంకీర్తనతో గొట్టిపల్లి పురవీధుల్లో సాయి నామ స్వరంతో మారుమోగింది. అనంతరం వేడుకలను ఆలయం ట్రస్టీ రాణీ,రజిని దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం నుండి విచ్చేసిన నాగశ్రీ, రాజేశ్వరి లు సాయి వ్రతాలను నిర్వహించారు. ఈ వ్రతాల్లో గొట్టిపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం నామ సంకీర్తన, గ్రామ పుర వీధుల్లో పల్లకి సేవను నిర్వహించారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కోరాడ నాయుడు బాబు,కోరాడ వెంకట నరసింహా నాయుడు, జోన్ కోఆర్డినేటర్ ఎంవిఎస్ సాయికుమార్,శ్రీ సత్య సాయి ఆదర్శం గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో కన్వీనర్ డిపి రాజు, జాయింట్ యూత్ కోఆర్డినేటర్ డి శరత్ కుమార్, బాల వికాస్ కోఆర్డినేటర్ డివిఎస్ కిరణ్, ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ డి కార్తీక్, యూత్ కోఆర్డినేటర్ కే ఆచారి, మహిళా ప్రతినిధులు, సేవాదళ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో పడకేసిన పారిశుధ్యం

**⇨ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజల ఇక్కట్లు**

**⇨ పర్యాటక ప్రాంతంలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన వ్యర్థాలు**

**పద్మనాభం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 1వ వార్డు పరిధిలో చిల్లపేటలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. చిల్లపేట ప్రాంతంలో ఉన్న గృహాల నుండి వస్తున్న మురికి నీరు బయటకు వెళ్లడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. శానిటేషన్ సెక్రటరీలు ఉదయం 8 గంటల లోపు విధులకు హాజరై తడి చెత్త,పొడి చెత్త సేకరణ చేయించి, ఫొటోస్ తీసుకొని వాళ్లకు ఇచ్చిన ప్రత్యేకమైన యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. కానీ దీనికి భిన్నంగా శానిటేషన్ సెక్రటరీలు వాళ్లకు నచ్చిన సమయంలో విధులకు హాజరవుతూ, కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. మరి ముఖ్యంగా హెూటల్స్, పాన్ షాపుల దగ్గర తడి చెత్త, పొడి చెత్త కు సంబంధించి వేరువేరుగా చెత్త బుట్టలు ఉన్నాయా లేవా అని కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో గృహాల నుండి వస్తున్న మురికి నీరు, హెూటల్స్ నుండి వస్తున్న మురికి నీరు ఎక్కడికక్కడ నిలవ ఉండిపోతుంది. దానికి తోడు చెత్త సేకరణ సరిగా జరగకపోవడంతో,ఆ చెత్తను కూడా తీసుకుని వెళ్లి ఆ పేరుకుపోయిన మురికి నీటిలోనే





పడేస్తున్నారు. ఇలా మురుకి నీటిలో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నీరు మరీ ఎక్కువగా చేరడంతో సీజనల్ వ్యాధులు కూడా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిల్లపేటకు సమీపంలో ఉన్న చెరువును కూడా పూర్తిగా వ్యర్థాలతో నింపేశారు. తగరపువలసకు అతి సమీపంలో ఉన్న ఈ చెరువులో షాపుల నుండి, హెూటల్స్ నుండి వ్యర్థాలను తీసుకొని వచ్చి ఈ చెరువులో పడేస్తున్నారు. చిల్లపేట చెరువుకు సమీపంలో ఉన్న ప్రజలు కొంతమంది ఆ చెరువును శుభ్రం చేసి, వాకింగ్ జోన్ గా మార్చాలని అధికారులకు, స్థానికంగా ఉన్న నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినే నాధుడే లేకుండా పోయారు.దానికి తోడు ఈ చెరువులో వ్యర్థాలు వేసి పూర్తిగా చెరువును నాశనం చేశారు. ఈ పరిస్థితి ఈ ఒక్క ప్రాంతంలోనే కాకుండా భీమిలిలో చాలాచోట్ల ఇదే పరిస్థితి ని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు ఫోటోలు కోసం కాకుండా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడం కోసం దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు వీఎంఆర్డీఏలో

# ప్రజా దర్బార్



**విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** నేడు వీఎంఆర్డీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వంచనున్నట్లు చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు జరిగే "ప్రజా దర్బార్" ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాను ప్రత్యక్షంగా పాల్గొంటానని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. వీఎంఆర్డీఏకు సంబంధించిన అన్ని రకాల వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయటం జరుగుతుందని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.

# జాతర శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**మధురవాడ: నవంబర్ 23: మేజర్ న్యూస్:** విశాఖపట్నం జాతర శిల్పా రామంలో నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం సిద్ధియేంద్ర యోగి నత్యాలయం చిన్నారులు కూచిపూడి, మరియు జానపద నృత్యములు ప్రదర్శన చేసారు. చిన్నారులు చేసిన కూచిపూడి, మరియు జానపద నృత్యములు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో గననాయక, మహాగణపతి, ముషీకవాహన, వేయినామాలవాడు, బంగారుహారలు, ప్రాణావాలయం, ఐగిరినందీని, ఓంశారవాణి, కోఈలారే అనే పాటలకు ప్రదర్శన చేసారు. ఈ ప్రదర్శనలో సుమదా, మోహన, ఆశ్రీత, జస్విత, ఆశ్రీత లలిత, లక్ష్మి, త్రివేణి, సౌమ్య చిన్నారులు పాల్గొన్నారు. ఈ నృత్యాలకు దర్శకత్వం మోహనలక్ష్మి వహించారని నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి గుర్తింపు పత్రాలను అందించి అభినందించారు.

# "ప్రపంచ అంధ మహిళా క్రికెట్ ఛాంపియన్ గా భారత్"

### "కీలక బ్యాటింగ్ తో అదరగొట్టిన వైజాగ్ అమ్మాయి"

(మేజర్ న్యూస్-విశాఖ కల్చరల్)

ఈరోజు శ్రీలంక కొలంబో లో జరిగిన ప్రపంచ అంధ మహిళా టి20 క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలలో భారత అత్యద్భుత విజయాన్ని సాధించింది. నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ప్రత్యర్థి నేపాల్ 114 పరుగులకు






జవాబుగా భారత్ మహిళా జట్టు 117 పరుగులతో విజయం సాధించగా, అందులో మన విశాఖపట్నం అమ్మాయి పి.కరుణ కుమారి 27 బంతులలో 42 పరుగులతో కీలక ఇన్నింగ్స్ చేసింది. ఈ అమ్మాయి విశాఖ పట్టణం సాగర్ నగర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ అంధ బాలికల స్కూల్లో పదో తరగతి చదువుతుంది అని, ఈ అమ్మాయి పాడేరు ప్రాంతానికి చెందిన గిరిజన బాలిక అని, ఇటువంటి అద్భుత విజయంలో భాగస్వామం కావటమనేది విశాఖ కే గర్వకారణం అని, తమ స్కూలుకి ఎంతో పేరు తెచ్చిందని స్కూల్ ప్రిన్సిపాల్ డి విజయ తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు నిరంతర శ్రమతో క్రీడలు,కళలు నేర్చుకోవటం, ప్రావీణ్యం పొందటం చాలా గొప్పగా వుందని పూర్వ ప్రిన్సిపాల్ మహేశ్వర రెడ్డి ఆనందం వ్యక్తపరిచారు. ఇటీవలే భారత మహిళలు ప్రపంచ క్రికెట్ ఛాంపియన్ గా అవతరించడం వెనువెంటనే భారత అంధ మహిళల ప్రపంచ క్రికెట్ ఛాంపియన్ గా గెలవటం అన్నది గర్వకారణం అని రాష్ట్ర అంధుల క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రవీంద్రబాబు తెలుపారు.

ఈ ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీలలో మొత్తం ఆరు జట్లు అనగా ఇండియా, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, ఆస్ట్రేలియా, యుఎస్ఏ పాల్గొన్నాయి.




## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

### - ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ...అచ్యుతాపురం మండలం.హరిపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సమితి-భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రేమతత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వం ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థం అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు. ప్రేమతత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వం.. అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేనూ పుట్టడం పూర్వజన్మ సుకృతం. భగవాన్ శతజయంతి ఉత్సవంలో పాల్గొనడం నా అదృష్టం. విద్య, వైద్య, ప్రజావసరాలు తీరుస్తూ.. సేవాభావమే దైవత్వం అని నిరూపించారు సత్యసాయి. భగవాన్ చూపిన మార్గంలో పయనిస్తూ... ప్రజాసేవకు అంకితమైన కోట్లాదిమంది భక్తులు సత్యసాయి ప్రతిరూపాలు. ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో డిపిఓ గ్రామ ప్రజలు యువకులు భక్తులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ అయి ఇంటి వద్ద ఉంటున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన

### - రాష్ట్ర రోడ్ అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆదివారం రాంబిల్లి మండలం జిరాయితీ పంచాయతీలో ఎన్ ఏ ఓబి కాలనీ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు గుడాల చంటిబాబు కుటుంబం గతంలో యాక్సిడెంట్ కారణంగా కుటుంబానికి ఎంతో నష్టం కలిగించింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మరియు రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు, వీరికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని, ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, మన యువ నాయకులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ నుండి చేయవలసిన సహాయాన్ని పూర్తిగా అందిస్తామని, తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన వారి వెంట ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఎన్ ఎ ఓ బి కాలనీలో నేవల్ బేస్వారి నిర్మిస్తున్న ప్రహరీ గోడ వలన రహదారి కి అడ్డంగా వండడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడటం గమనించి ఆ ప్రదేశాన్ని పరిశీలించి, జిల్లా కలెక్టర్ దృష్టికి, అదేవిధంగా మన స్థానిక పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకు వెళ్తానని, ఈ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరికన గోవిందు, చెల్లూరు నూకన్న, అప్పలరాజు, ఎరిపిల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడుకలెక్టర్ కార్యాలయములో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### అర్జీలు మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు

### : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ మేరకు ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి, అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నంబరుకి నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీ దారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# రైవాడ జలాశయంలో పడవ బోల్తా

- ముగ్గురు మృతి..! - ఒకరు సురక్షితం
- మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు
- సంఘటన స్థలం వద్ద విచారిస్తున్న పోలీసులు







మొదటిపేజీ తరువాయి

అల్లూరి సీతారామరాజు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జలాశయం నుంచి ఒడ్డుకు చేరుకుంటున్న సమయంలో నాటు పడవ మునగడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు గల్లంతు కాగా, ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఒకరి మృతదేహాన్ని గుర్తించారు.ఆదివారం అనంతగిరి మండలం జీనపాడు వద్ద రైవాడ జలాశయంలో ఈ పడవ ప్రమాదం జరిగింది. అటవీ ప్రాంతంలో అక్రమ కలప రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ వాచర్ అప్పలరాజుతో మరో ముగ్గురు వ్యక్తులతో కలసి అనంతగిరి మండలం జీనపాడు రేవు వద్ద రైవాడ జలాశయం అవతల అటవీప్రాంతానికి నాటు పడవపై వెళ్ళారు. తిరిగి ఒడ్డుకు వస్తున్న సమయంలో ఒడ్డుకు కొద్ది దూరంలో ఈ పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలలో ముగ్గురు గల్లంతు కాగా, అందులో ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు జీనపాడు కి చెందిన గంజి జీవన్ గా స్థానికులు గుర్తించారు. పడవలో ఉన్న జీనపాడుకి చెందిన జలద ప్రసాద్ మాత్రమే ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోవడం జరిగింది. మిగతా ముగ్గురు వ్యక్తులు నీటిలో మునిగిపోయారు. కాగా మరో ఫారెస్ట్ వాచర్ అప్పలరాజు, దబర రమేష్ కోసం స్థానికులు గాలిస్తున్నారు.

### శోక సంద్రంలో కుటుంబ సభ్యులు..

నాటు పడవ మునిగి గల్లంతైన వ్యక్తుల కుటుంబ సభ్యులు ఈ సమాచారం తెలుసుకొని కన్నీటి పర్యంతం అవుతున్నారు.ఘటన స్థలం వద్దకు చేరుకుని బాధగా వినిపిస్తున్నారు. గల్లంతైన వారి ముగ్గురిలో జీనపాడు గ్రామానికి చెందిన గంజి జీవన్ మృతదేహం లభ్యం కావడంతో అతని కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. చేతికి అందువచ్చిన కొడుకు ఇలా ఆకస్మాత్తుగా మృతి చెందడం పట్ల విలపిస్తున్నారు.

### మృతదేహాల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి

నాటు పడవ మునక ప్రమాదంలో గల్లంతయిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని దేవరాపల్లి ఎస్సై తెలిపారు.అటవీ ప్రాంతంలో కలప అక్రమ రవాణా అవుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ ప్రొటెక్ట్ వాచర్ గాలి అప్పలరాజు రైవాడ జలాశయంలోకి వెళ్లి తిరిగి వస్తుండగా పడవలోకి నీళ్లు చేరి ఆ పడవ సమయంలో బోల్తాపడడం జరిగిందన్నారు.ఈ ప్రమాదంలో జీవన్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమైందన్నారు. ఫారెస్ట్ ప్రొటెక్ట్ వాచర్ గాలి అప్పలరాజు,దేవర రమేష్ వీరిద్దరి మృతదేహాలు లభించలేదని,స్థానికులు సహాయంతో వీరి మృతదేహాల కోసం గాలించిన ప్రయోజనం లేకపోయిందన్నారు.జాలాది ప్రసాద్ అనే వ్యక్తి పడవ మునిగిపోయే సమయంలో ఆ పడవను పట్టుకుని అలాగే ఉండిపోయి రక్షించాలని గట్టిగా కేకలు పెట్టడం జరిగిందని, ఆ రేవు సమీపంలోనే పొలం పనుల కోసం వచ్చిన అతని తండ్రి, పెద్దమ్మ అతనిని గమనించి వేరే పడవ మీద అక్కడికి వెళ్లి అతనిని రక్షించగలిగారని చెప్పారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఫైర్ సిబ్బందికి సమాచారం చేరవేయడం జరిగిందన్నారు. అలాగే ఈ సమాచారం ఆనంత గిరి ఎస్సై కు తెలియజేయడం జరిగిందని, ఇతర పోలీసు ఉన్నత అధికారులు దృష్టికి కూడా తీసుకు వెళ్ళడం జరిగిందని వెల్లడించారు.

# పట్టణంలో అశాంతి పార్కు

- ఆనందం కోసం వెళితే అనారోగ్యమే
- నిర్వాహణ లోపంతో అపరిశుభ్రం
- కంపుకొడుతున్నా పట్టించుకోని జీవీఎంసీ
- శుభ్రం చేయరూ? ఆశగా అడుగుతున్న చిన్నారులు



**అనకాపల్లి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శారదానది వద్ద ఎర్పాటు చేసిన శాంతి పార్కులో అసౌకర్య వాతావరణం దర్శనమిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో సుమారు 80 లక్షల రూపాయలతో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, ఫౌంటెన్ మరమ్మతులు, ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్, ఎంట్రన్స్ గేటు గ్రిల్సు తదితర ఎర్పాట్లు చేసి ప్రారంభించారు. నాటి నుంచి పట్టణంలో చిన్నారులకు మంచి వాతావరణంతో కూడిన పార్కు అందబాటులోకి వచ్చింది. కాగా జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పార్కులో అపరిశుభ్రత పెరిగి పార్కులో మనశ్శాంతికి బదులు అశాంతి నెలకుంది. ఈ కారణంగా పార్కుకు వచ్చే పిల్లల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుంది. దీంతో పిల్లల తల్లిదండ్రులు సైతం జీవీఎంసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేరే ప్రత్యామ్నాయం లేక ఇక్కడకు తీసుకువస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జీవీఎంసీ అధికారులు దృష్టి సారించి పార్కులో శానిటేషన్ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




## పోలీసులు వాహనాలు తనిఖీ



**సీతంపేట నవంబర్ 23మేజర్ న్యూస్ :** ప్రతీ రోజు సీతంపేట లో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అయితే ఇటీవల మావోయిస్టులు ఎన్కౌంటర్ జరగడం, కొంతమంది లొంగి పోవడం తెలిసిన విషయం.తప్పించుకున్న కొందరు మావోయిస్టులు తివ్వకొండలు, ఒరిస్సా బోర్డర్ వైపు వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నట్టు తెలిసింది. గతంలో భామిని, సీతంపేట ఏజెన్సీ లో తివ్వకొండలు, అనేక ప్రాంతాలు పర్యటించే వారు. పాలకొండ, నాగావళి దళాలు పర్యటించే సందర్భాలు ఉన్నాయి. సీతంపేట టెలిఫోన్ ఎక్సేంజ్ పేల్చివేత సంఘటన ఇప్పటికీ చెప్పుకుంటారు. కొప్పరడంగి ఎదురు కాల్పుల్లో 11మావోయిస్టులు మృతి చెందారు. అప్పటి జిల్లాకర్యదర్శి రాజన్నతో సహా సంఘటనతో దాదాపు దళాలు కనుమరుగయ్యాయి అని చెప్పక తప్పదు.

పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం

## వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో విడాట్ఇన్ వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## సీతంపేట ఏజెన్సీకి తరలి వచ్చిన పర్యాటకులు









**సీతంపేట నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ లో పిక్నిక్లు సందడి మొదలయ్యింది. ఆదివారం పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు దూరప్రాంతాలు నుండి బస్సుల్లో కారులో విద్యార్థిని విద్యార్థులు వచ్చారు. వీరంతా మెట్టుగూడ జలపాతం వద్ద సందడి చేశారు. అలాగే ఎడ్వంచర్ పార్కును సందర్శించి, బోటు షికారు, ట్రై సైకిల్, హ్యాకింగ్ బ్రిడ్జి, కూంబింగ్ వాల్, బంగిజంప్,పిల్లలు జారుడు బల్లలు జారుతూ సరదాగా గడిపారు. పార్కులో ఉన్న డయాస్ పై పిల్లలు పెద్దలు, యూత్ డాన్సులతో అదరగొట్టారు. అలాగే సున్నపుగెడ్డ, దారబ జలపాతాలు యూత్ కేరింతలు కొట్టారు. ఆడలి, జగత్పల్లి వ్యూ పాయింట్ వద్ద సందర్శకులు ఏజెన్సీ అందాలు తిలకించారు. ముందుగానే తమకు కావాల్సిన ఆహార పదార్థాలు తయారు చేసుకొని వాహనాలతో విచ్చేశారు . సాయంకాలం పార్కువద్ద బాణసంచా కాల్చి పర్యాటుకులను ఆకట్టుకున్నారు.

## తోటపల్లి ఆలయాల అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డ్ కృషి చేయాలి

- మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు పిలుపు - తోటపల్లిలో ఘనంగా ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకారం
- టిటిడి ఎస్‌టి ట్రస్టీ డాక్టర్ పారి నాయుడు అధ్యక్షతన సమావేశం - చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పకీరునాయుడు



**గరుగుబిల్లి, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాలను అందరి సహాయ సహకారాలతో పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు నూతన ధర్మకర్తల మండలి సభ్యులు కృషి చేయాలని మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు పిలుపు నిచ్చారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాల నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రామారావు మాట్లాడారు.ఈమేరకు దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా తోట పల్లి గ్రామానికి చెందిన మార్కొండ ఫకీరునాయుడు,అదే విధంగా ధర్మకర్తల మండలి సభ్యులుగా రెడ్డి రాజేశ్వరి,సంబంగి ఫకీరు నాయుడు, గరుగుబిల్లి మీనా, వావిలపల్లి పద్మజ,ముచ్చకర్ల నారాయణ రావు, ఆరిక జానకి, బొమ్మాలి సుభాషిణి, భగవాన్ వరప్రసాద్ మిస్రో, ఎస్.లక్ష్మి, మరడాన కృష్ణము నాయుడు తోపాటు, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చ కులు వి.వి. అప్పలా చార్యులుచే దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ రామా రావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలందరికీ పేరు పేరున అభినందనలు తెలి పారు.అదే విధంగా దాతల సహకా రంతో ఆలయాలను మరింత అభి వృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఈసందర్భంగా ఎంపీపీ రామారావు పిలుపునిచ్చారు. కురుపాం వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి మాట్లాడుతూ తోటపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా తోట పల్లి గ్రామానికి చెందిన మార్కొండ పకీరునాయుడును నియమించడం అభినందనీయమ న్నారు. ఈకార్య క్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మ(ద్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు, ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), గులిపల్లి సుదర్శన రావు, నంగిరెడ్డి మధుసూదనరావు ట్రైకార్ సభ్యులు పువ్వల లావణ్య, ట్రైబల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు నందివాడ కృష్ణబాబు, మండల టీడీపీ కన్వీనర్ మరడాన నారాయ ణస్వామి, కోలా రంజిత్ కుమార్, ముదిలిబాబు విజయవాంకు సం,గురాన శ్రీరామమూర్తి, పల్ల పాపి నాయుడు, ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ ,మరడాన సింహాచ లంనాయుడు,ఆర్నిపల్లి గంగాధర నాయుడు,పెద్దింటి శ్రీధర్, బిజెపి నాయకులు నడుకూరు దూళికేశ్వ రరావు, పెదిరెడ్డి అశోక్, మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ, దేవస్థానం కార్య నిర్వహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్, సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ నాయుడు పాల్గొన్నారు.





## భగవాన్ శ్రీ సత్యసాయి సేవలు చిరస్మరణీయం

### ఘనంగా సీతంపేటలో సత్య సాయి శతజయంతి ఉత్సవాలు

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్





**సీతంపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పాలకొండ మరియు సీతంపేటలో నిర్వహించిన వేడుకలకు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పీవో పాల్గొన్నారు. పాలకొండలో నిర్వహించిన శత జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు పీవో అమృత దుప్పట్లను పంపిణీ చేశారు. అదే విధంగా సీతంపేటలో నిర్వహించిన శత జయంతి ఉత్సవాల కార్యక్రమానికి హాజరైన భక్తులకు పీవో అమృత కలశాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి బాబా కమిటీ సభ్యులు నరసింహులు పకీరునాడు శ్రీరాములు ,రమణ, రామకృష్ణ, భీమారావు, వెంకటేష్,వి.అప్పలనాయుడు, జనార్ధన, మురళి తదితరులు ఆధ్వర్యంలో దాదాపు రెండు వేలమందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు పొందారు. సాయంకాలం నగర సంకీర్తన కడురమ్యంగా జరిగింది. మహిళలు, పిల్లలు నగర సంకీర్తన లో భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 23, మేజర్ న్యూస్ :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని సతివాడ గ్రామంలో పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు ఆహార పంటలను తగ్గించి వాణిజ్య పంటలను పండించాలని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, ఏఓ పి శ్రీలక్ష్మి, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, కరిమజ్జి గోవిందరావు, యడ్ల గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, ఏఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, పతివాడ అచ్చినాయుడు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు



**లక్కవరపు కోట నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాను లోహిత్, టేకు దుర్గా భవాని లు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ ఎంపిక పోటీలు కొత్తవలస ఓ పి జిందాల్ భారతి పాఠశాలలో అక్టోబర్ 31 వతేదీన ఎస్ జి ఎఫ్ సెలక్టర్లుగా ఎస్జి ఎఫ్ కార్యదర్శి గోపాల్, విజయలక్ష్మి, జిందాల్ భారతి పిడి అప్పలనాయుడు సమక్షంలో టీంల ను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపిక పోటీల్లో జిల్లా మొత్తం నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని, ఈ ఎంపికైన క్రీడాకారు లు ఈనెల 24 వ తేది నుండి 26వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరగబోవు రాష్ట్ర స్థాయి అండర్14 బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో విజయనగరం జిల్లా బాల బాలికలుజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన ఈ క్రీడా కారులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఉప ప్రధానోపాధ్యాయులు చిన్నంనాయుడు ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి కార్యదర్శి మహేశ్వర రావు, సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు , పాఠశాల బర్నికాన వెంకట్రావు, ఉపాధ్యాయులు,ఇ తర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చు కోవాలని ఆకాంక్షించారు.

## 30న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** నగరానికి సమీపంలో ఇన్ స్పైర్ లారెన్స్ స్కూల్లో ఈనెల 30వ తేదీన అండర్-15 ఏపీ ఓపెన్ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు బి.ఎ రావు, జిల్లా కార్యదర్శి ఎడిఎన్ ఎస్వి ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు www. ap chess.org వెబ్ సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం యమ్.హిమబిందు టోర్నమెంట్ డైరెక్టర్ 8520886564 నెంబర్‌కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. విజేతలకు నగదు బహుమతి అందజేస్తామని ఆయన చెప్పారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ సర్కార్



**నెల్లిమర్ల, నవంబరు 23, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ సర్కార్ స్వతంత్రం తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక కోడ్‌ల ద్వారా హరిస్తోందని వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లిమర్లలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో వేతన బోర్డుల్లో కార్మిక సంఘాల ప్రతినిధులు సభ్యులుగా ఉండేవారని, అయితే కొత్త చట్టాలలో కార్మిక సంఘాలకు చోటు లేకుండా చేస్తున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన ఆరోపించారు. గతంలో మన్మోహన్ సింగ్, వాజ్ పేయి ప్రభుత్వాలు ఇలాంటి చట్టాలను అమలు చేయాలని ప్రయత్నించినా ప్రజా పోరాటాలు అడ్డుకున్నాయని గుర్తు చేశారు. దేశంలో 40 కోట్ల మంది కార్మికులపై భారమైన ప్రభావం చూపేలా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, బీహార్ ఎన్నికలు ముగియడంతో కార్మిక వ్యతిరేక చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే యత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే 85.86 లక్షల అసంఘటిత రంగ కార్మికులు మోడీ తీసుకురానున్న కొత్త కార్మిక చట్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం వంటి ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని వివరించారు. కేంద్రం విధానాలు ఎలా ఉన్నాయో అదే తీరును రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తోందని ఆయన విమర్శించారు. కార్మికులపై మోడీ ప్రభుత్వ దాడులకు నిరసనగా ఈనెల 26న దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనకు వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది అని తెలిపారు. నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నడిపేన సత్యం, పతివాడ ఆదినారాయణ పాల్గొన్నారు.

# కష్టకాలంలో పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

బాధితులకు రూ.14,03,116 విలువైన చెక్కులను అందజేసిన బంగార్రాజు



**పూసపాటిరేగ, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** కష్టకాలంలో పేద ప్రజలను ఆదుకోవడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్ , మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పూసపాటిరేగ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నాయకులతో కలిసి 22 ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన రూ.14,03,116 ల విలువచేసే చెక్కులను బాధిత కుటుంబాలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ బంగారు రాజు మాట్లాడుతూ గతంలో చంద్రన్న బీమా కింద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను కూడా ఆదుకోవడం జరిగేదని, అందులో భాగంగా నియోజకవర్గ లో ఉన్న పేద కుటుంబాలకు ఆరోగ్యరీత్యా సమస్యలు తలెత్తి శాస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క పేద కుటుంబానికి కష్టం వచ్చినా వారందరినీ ఆర్థికంగా ఆదుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అన్నారు. అటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలను అందించడంతోపాటు ఆరోగ్య సమస్యలు కలిస్తే వారు కూడా ఆర్థిక సాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిరంతర కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు ఆదుకునే విధంగా చర్యలు చేపట్టుతున్న విషయాన్ని బంగార్రాజు గుర్తు చేశారు. అందులో భాగంగా తాజాగా నెల్లిమర్ల నియోజకవర్గం లో ఉన్న 22 చెక్కులలో పూసపాటిరేగ మండలానికి 15 చెక్కులు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా బంగార్రాజు స్పష్టం చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల మండలం, మల్యాడ గ్రామానికి చెందిన లంక అప్పలనాయుడుకి రిరూ. 45,836లు, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామానికి చెందిన గిడిజాల గౌరీకి రూ .65,141లు, రాజాపులోవ గ్రామానికి చెందిన కిలారి రామసూరికి రూ 46,541లు, డెంకాడ మండలం, డెంకాడ గ్రామానికి చెందిన చల్ల హేమంత్ కి రూ.1,10,196 అక్కివరం గ్రామానికి చెందిన కంది రామకృష్ణ కి రూ.1,05,196లు, కంది రామకృష్ణ కి రూ.55,250లు, నాతవలస గ్రామానికి చెందిన గేదల అచ్చెన్నకి రూ 32,324లు, పూసపాటిరేగ మండలం, కొప్పెర్ల గ్రామానికి చెందిన పైల తాత కి రూ 83,090లు, కుమిలి గ్రామానికి చెందిన సంకూరు హరిణికాంత్ కి రూ 1,10,703లు, చింతపల్లి గ్రామానికి చెందిన కొమర పోలమ్మ కి రూ.38,734లు, రెల్లివలస గ్రామానికి చెందిన పతివాడ హర్ష వర్ధన్ కి రూ. 77,515లు, తిప్పలవలస గ్రామానికి చెందిన చొడిపిల్లి కాములు గకి రిరూ. 1,00,293లు, చింతపల్లి గ్రామానికి చెందిన కొమర నీలమ్మకి రూ. 20,000లు, గుంపాం గ్రామానికి చెందిన కంబాపు దేవికి రూ. 1,20,251లు, రెల్లివలస గ్రామానికి చెందిన పొడిలపు పైడినాయుడు కి రూ. 40,447లు, కొప్పెర్ల గ్రామానికి చెందిన ద్రాక్షరపు మంగ కి రూ. 40,000, రెల్లివలస గ్రామానికి చెందిన పెంటమని పైడిరాజు కి రూ.40,000లు, రెల్లివలస గ్రామానికి చెందిన రెడ్డి నారాయణమ్మ కి రూ.59,984లు, రెల్లివలస గ్రామానికి చెందిన కొవ్వాడ సత్యం కి రూ. 60,000లు, పూసపాటిరేగ గ్రామానికి చెందిన పాండ్రంకి గురువులు కి రూ. 68,250లు, చింతపల్లి గ్రామానికి చెందిన బర్రి నందు కి రూ. 40,900లు, ఇదే గ్రామానికి చెందిన బర్రి అమ్మోరు కి రూ.42,465లు చెక్కులను బాధిత కుటుంబాలకు తెదేపా నాయకులతో కలిసి బంగార్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మి నాయుడు, ఏఎంసీ ప్రతినిధి గేదెల రాజారావు, పూసపాటి రేగ తెదేపా అధ్యక్షులు మహంతి శంకరరావు, పూసపాటిరేగ తెదేపా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, ఆకిరి ప్రసాదరావు, మైలపల్లి సింహాచలం, పిన్నింటి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్.కోటలో నిర్వహించిన ఎల్.ఎస్.ఆస్పత్రి వైద్య శిబిరంకి విశేష స్పందన




**లక్కవరపుకోట, నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్క వరపు కోట గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇంటి ఆవరణలో ఆదివారం విశాఖపట్నం సుజాత నగర్ లో అలాగే బొద్దాం కేంద్రం గా సేవలు అందిస్తున్న ఎల్ ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్‌వి సంతోష్ నాయుడు డాక్టర్ కళ్యాణి డాక్టర్ భాస్కర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంకి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 70 మంది రోగులు పాల్గొనగా వారికి వైద్య పరీక్ష లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే రాయితీపై ఎల్.ఎస్.ఆస్పత్రిలో అందించే వైద్య సేవలను అక్కడ కి వచ్చిన రోగులకు వివరించారు. అలాగే బీపీ, షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ నాయిడు తెలియజేసారు. ఈ వైద్య శిబిరం విజయవంతానికి సహకరించిన వారికి డాక్టర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి ఆదివారం ఎదో ఒక గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తూ సమాజ సేవలో పాల్గొంటున్నామని అలాగే తాము నిర్వహించే హాస్పిటల్ లో తక్కువ ఫీజు లు తీసుకుని రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని డాక్టర్ నాయుడు తెలిపారు

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలి : సిపిఐ డిమాండ్

## బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన




**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 23: మేజర్ న్యూస్ :** ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపాలనే ఉద్దేశంతో వచ్చిన మావోయిస్టు నేతలను ఆసుపత్రి నుండి తీసుకెళ్లి ఎన్‌కౌంటర్ పేరిట చంపటం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. కామేశ్వరరావు ధ్వజమెత్తారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి ఏజన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్ల పై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, బూటకపు ఎన్ కౌంటర్లకు నిరసనగా రాష్ట్ర వ్యాపితంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఇచ్చిన పిలుపులో భాగంగా విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో ఆదివారం ఉదయం స్థానిక అంబేద్కర్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు మీడియాలో మాట్లాడుతూ మారేడుమిల్లి ఏజన్సీలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు 13 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు ప్రకటించిన విషయం గుర్తు చేశారు. అయితే చికిత్స కోసం నగరాలకు వచ్చి తలదాచుకున్న మావోయిస్టులను పట్టుకుని అడవుల్లోకి తీసుకెళ్లి ఎదురుకాల్పుల పేరిట పోలీసులు కాల్చి చంపడం దుర్మార్గమని విమర్శించారు. విజయవాడ, ఏలూరు, ఇతర ప్రాంతాలలో నిర్బంధించిన మావోయిస్టులను, అమాయక గిరిజనులను వెంటనే న్యాయస్థానాల ముందు హాజరు పరచాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి 31కి మావోయిస్టు రహిత ప్రాంతంగా మారుస్తామని, ఆపరేషన్ కగార్ లో అంతర్భాగంగా మోడీ, అమిత్ షా లు నర మేధానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులను భయాందోళనకు గురి చేసి అడవుల నుంచి ఖాళీ చేయించి అటవీ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ, అమిత్ షా చేయిస్తున్న బూటకపు ఎన్‌కౌంటర్లని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంపు చెప్పగానే శత్రు దేశమైన ఆపరేషన్ సింధూర్ ఆపేసిన మోడీషాలకు మావోయిస్టులు ఎన్నో ఏళ్ళ నుంచి శాంతి చర్చలు కోరుకుంటున్నా కూడా మీకు వినపడలేదా? అని మండిపడ్డారు. ఇప్పటికైనా మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపించి ఈ భూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని, మారేడుమిలి బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. సిపిఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సమితి సభ్యులు పొందూరు అప్పలరాజు, వడ్డాది కొండలరావు, ఎ.ఐ.ఎస్.ఎఫ్ గౌరీ శంకర్, ఎ.ఐ.వై.ఎఫ్ బూర వాసు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.వి. నాయుడు, జిల్లా అధ్యక్షుడు మజ్జి సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆపకపోవడంతో ప్రయాణీకుల ఆందోళన



**రామభద్రపురం, నవంబరు 23 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఆరికతోట బస్టాప్ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీరోజూ గంటలతరబడి నిరీక్షణ చేస్తున్నప్పటికీ ఒక్క బస్సు కూడా ఆపడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా సాలూరు, పార్వతీపురం డిపోలకు చెందిన బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని పాతరేగ గ్రామానికి చెందిన చౌక్కావు రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆరికతోట వద్ద పాసింజర్ తోపాటు ఎక్స్ప్రెస్ స్టేజ్ ఉన్నప్పటికి కూడా బస్సులను స్టేజ్ వద్ద కాకుండా కొంత మంది డ్రైవర్లు ముందుకు తీసుకువెళ్లి ఆపుతున్నారని, దీనివల్ల గంటలతరబడి నిరీక్షణ చేస్తున్నామని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఎక్కువ మంది ప్రయాణీకులు బస్టాపుల వద్ద వేచిఉండడంతో ఈ సమస్య తలెత్తుతోందని పలువురు భావిస్తున్నారు. ఈ ఆరికతోట స్టాపు పరిధిలో ఆరికతోట, జగన్నాధపురం, నర్సాపురం, కొత్తరేగ, పాతరేగ, దుప్పలపూడి, రొంపల్లివలస, చౌదంతివలస గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రయాణీకులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఇటువంటి స్టేట్లోనే బస్సులు నిలుపుదల చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అరికతోట బస్టాప్ వద్ద బస్సులు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఎన్సీసీతోనే ఉత్తమ మార్గం: డీఎస్పీ



**చీపురుపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలో ఎన్సీసీ శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఉత్తమ మార్గం ఏర్పాటు చేసుకోవచ్చని చీపురుపల్లి డీఎస్పీ ఎస్ రాఘవులు అన్నారు. 77వ ఎన్సీసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ అధికారి మామిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్సీసీ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పీ రాఘవులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల స్థాయిలో ఎన్సీసీ వంటి శిక్షణను తీసుకోవడం వలన విద్యార్థులలో శారీరిక, మానసిక దృఢత్వంతో పాటు ఉత్తమ మార్గాన్ని నిర్దేశించుకోవచ్చునారు. విద్యతో పాటు ప్రతి ఒక్క విద్యార్థి ఎన్సీసీ లక్ష్యాలను అలవర్చుకోవడం వలన భవిష్యత్తులో దేశ పౌరులుగా దేశ సేవకు వారి సేవలను అందజేయ వచ్చన్నారు. ఎన్సీసీ లో చేరడం వలన ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ, ఐకమత్యం, నిబద్ధత వంటి విషయాలను సులువుగా అలవర్చుకోగలరన్నారు. ఈ సందర్భంగా తాను ఎన్సీసీ విద్యార్థిగా 40 ఏళ్ల క్రితం అలవర్చుకున్న కొన్ని అంశాలను విద్యార్థులకు వివరించారు. మంచి నడవడికతో ఉత్తమ విద్యతో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆయన కోరారు. ఎన్సీసీ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఎన్సీసీ విద్యార్థులు చూపిన విన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, పాఠశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి సేవలు చిరస్మరణీయం : ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్

**పాలకొండ, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పాలకొండ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పీవో పాల్గొన్నారు. శత జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు పీవో అమృత దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకధికారి శివ్వాల మన్మధ రావు, డిఇ రాదా రాణి, కిషోర్,సాహిణి రమేష్ పట్నాయక్, గేదెల శ్రీ రాములు నాయుడు,శ్రీ సత్యసాయి బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవా మూర్తి సత్యసాయి



**చీపురుపల్లి నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** మానవ సేవే మాధవ సేవగా భావించిన సేవా మూర్తి సత్య టటటటుందరరావు అన్నారు. సత్య సాయి బోధనలే సమాజంలో మార్గదర్శకాలుగా నిలటుస్తున్నాయన్నారు. సత్య సాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సత్యసాయి చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డిడిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మిఠాయిలను పంపిణీ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి బోధనలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సురేష్, రామక్రిష్ణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం చదవడం మా కిష్టం



**తెర్లాం, నవంబరు 23 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంధాలయంలో ఆదివారం చదవడం మా కిష్టం అన్న కార్య క్రమాన్ని గ్రంథాలయ అధికారి సి. హెచ్. కృష్ణ మూర్తి నిర్వహించారు. పిల్లలచేత పుస్తక పఠనం చేయించారు. గౌతమ బుద్ధుడు బోధనలు అరేబియన్ నైట్స్ కథలు చదువు అనే ఆట పుస్తకాలను చదివించారు. అలాగే ఇతిహాస పురాణ కథలు పొడుపు కథలు హాస్య కథలు ఇలా రక రకాల పుస్తకాలను అందించి చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయం విశిష్ఠతపై పాఠకులకు పరిచయం చేస్తూ నవలు కథలు పుస్తకాల్ని అందించారు. రోజూ గ్రంథాలయానికి వచ్చి కావలసిన పుస్తకాలను పొందేందుకు గ్రంథాలయానికి రావాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఆయనతో పాటు పాఠకులు పిల్లలు ఉన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా వందవ జన్మదినోత్సవ వేడుకలు



**రామభద్రపురం, నవంబరు 23 (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో ఉన్న సత్యసాయిబాబా ఆలయంలో ఆదివారం బాబా వందవ జన్మ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఓంకారం, సాయిబాబాకు విశేష పూజలు, నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గత నాలుగు రోజుల నుంచి ఆలయంలో ప్రతీరోజూ సత్యసాయిబాబా భజనలు, పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం ఆలయ నిర్వాహకులు బెవర అప్పలస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయిబాబా జన్మదినం సందర్భంగా పేదలకు దుప్పట్లు, రైస్ పేకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబా భక్తులు గుర్రాల ఈశ్వరరావు మాట్లాడుతూ సత్యసాయిబాబా ఎంతోమంది పేదలకు సేవ చేశారని, ప్రేమ, శాంతి, ధర్మం ఆయన అభిమతాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో పునరంకితం కావాలని కోరారు. అలాగే సోమవారం సాయిబాబా ఆలయంలో అన్నసమారాదన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు సాయిలక్ష్మీ, గుర్రాల కళావతి, బెవర తిరుపతి, లావణ్య, లత, కన్నారావు, చిన్నమ్మలు, రమణమ్మ, తౌడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు స్వీయ రక్షణ అవసరం

## – 'రాణి లక్ష్మీ భాయ్' స్వయం రక్షక కార్యక్రమంలో కలెక్టర్ పిలుపు – ముస్తాబు కార్యక్రమం పరిశీలన








సీతానగరం, నవంబర్ 23 : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బాలికలకు స్వీయ రక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బాలికల్లో ఆత్మ విశ్వాసం, ఆత్మరక్షణ సామర్థ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. సమగ్ర శిక్ష, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "రాణి లక్ష్మీ భాయ్" స్వీయ రక్షణ కార్యక్రమం సీతానగరం మండలం జోగమ్మపేట కస్తూరి బాలికల పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ రాణి లక్ష్మీ భాయ్'స్వయం రక్షక కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించుకున్నట్లు చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతీ ఒక్కరికీ ఆత్మరక్షణ అవసరమని, దాని ప్రాధాన్యతను బాలికలకు బాలికలకు వివరించారు. విద్యతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు ఎంత ముఖ్యమో తెలిపారు. ఎన్ని డిగ్రీలు ఉన్నా,, ఎంత విద్య నేర్చినా ముందుగా మన ప్రాణాలను కాపాడుకునే తెలివితేటలను ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలని ఉద్బోధించారు. ఆత్మరక్షణలో నైపుణ్యాలు లేకపోతే ఎదురయ్యే సమస్యలను కలెక్టర్ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి, పీహెచ్‌డీలు చేసి లేదా పెద్ద ఆఫీసర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని బాలికలు సద్వినియోగం చేసుకొని, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కో వాలని కోరారు. శిక్షణలో భాగంగా విద్యార్థి నులు కరాటే, జూడో వంటి ఆత్మరక్షణ పద్ధతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల బాలికల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ సామర్థ్యాలను పెంపొందించడం జరుగుతుందని సమగ్ర శిక్ష అధికారులు తెలియజేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ బిడ్డలకు/ విద్యార్థులకు భద్రతా చిట్కాలు మరియు సమయస్ఫూర్తి గురించి నేర్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పాఠశాలలో జరుగుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించారు. ముస్తాబు పక్కాగా అమలుచేయాలని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాటించాలని ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలు, ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు ప్రామాణిక విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, కో-ఆర్డినేటర్ ఎస్. ప్రభాకర్, ప్రిన్సిపల్ జొన్నాడ సంధ్య.వివిధ కోచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన భగవాన్ శ్రీసత్యసాయిబాబా శతవర్షిణి జయంతి కార్యక్రమాలు




సీతానగరం నవంబర్ 23 మేజర్ న్యూస్ : మండలంలోని మరిపివలస, లక్ష్మీపురం, కోట సీతారాం పురం తదితర గ్రామాల్లో భగవాన్ శ్రీసత్యసాయిబాబాశత వర్షిణి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరిపివలసలోని శ్రీసత్యసాయిబాబా ఆలయంలో బాబాశతవర్షిణి జయంతి వేడుకలను ఘనంగా చేసినట్లు గ్రామానికి చెందిన జిల్లా మహిళా సేవాదళ్ జాయింట్ కో ఆర్డినేటర్, సాయి భక్తురాలు బొంగు వరలక్ష్మి, మరిపివలస శ్రీసత్యసాయిబాబా సమితి కన్వీనర్ బొంగు చిట్టిరాజులు తెలిపారు. పెద్ద ఎత్తున సాయిభక్తులు పాల్గొని ఆదివారంనాడు బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా మరిపివలస గ్రామంలో నగర సంకీర్తన,శ్రీసత్యసాయిఅష్టోత్తర పూజ, స్వామిఊయలసేవ, స్వామివారిని పల్లకిసేవలో ఊరేగింపు, బాబా పుట్టినరోజు సందర్భంగా కేకునుకోసి భక్తులుపంచిపెట్టడం, మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించగా మరిపివలస, సూరంపేట,చిన్నారాయుడుపేట గ్రామాల భక్తులు,సేవకులు, ప్రజలతో పాటు తదితర గ్రామాల ప్రజలు వచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సత్యసాయిజయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో మరిపివలసలో జరిగిన సత్యసాయిబాబా శతవర్ష జయంతి వేడుకలలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఎంఈఓ వెంకటరమణ లు పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రేమ, సేవలను సర్వమానవాళికి బోధించిన మహోన్నతవ్యక్తి భగవాన్ శ్రీసత్యసాయిబాబాఅని తెలిపారు. పూజా కార్యక్రమాలను సురేష్ నిర్వహించారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మన్‌ను సన్మానించిన ఎంపిపి రామారావు



గరుగుబిల్లి, నవంబర్ 23, మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండ రామస్వామి ఆలయాల నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మర్రొంద పకీరు నాయుడును మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ఘనంగా సన్మానించారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా మర్రొంద పకీరు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ పకీరునాయుడుకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు శాలువ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి రామారావు మాట్లాడుతూ తోటపల్లి గ్రామానికి చెందిన మర్రొంద పకీరునాయుడు ను శ్రీవెంకటేశ్వర స్వామి మరియు కోదండరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా నియమించడం అభినందనీయమని పేర్కొన్నారు. అప్పట్లో తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంకు మర్రొంద కుటుంబీకులు భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు),వేమల శ్రీనివాసరావు,తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారి నాయుడు, దేవస్థానం కార్యనిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్, గంట శ్రీధర్ నాయుడు, మర్రొంద మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మావుడి సోదరులను పరామర్శించిన మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్



మక్కువ, నవంబర్ 24,(మేజర్ న్యూస్) : రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు ఆదివారము నాడు మావుడి సోదరులను పరామర్శించారు. ఇటీవల వైసిపి నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావు, మావుడి తిరుపతిరావు మాతృమూర్తి స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో ఆదివారంనాడు మక్కువ లో గల వారి స్వగృహ మందు మావుడి సోదరులను మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డి వి జి శంకరరావు పరామర్శించి, స్వర్గీయ మావుడి అరుణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



గరుగుబిల్లి, నవంబరు 23, మేజర్ న్యూస్ : మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరి షత్ సర్వసభ్య సమావేశంను సోమవారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్య క్షతన నిర్వహించడం జరుగుతుం దని పేర్కొన్నారు.సర్వసభ్య సమావేశంకు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విధిగా హాజరు కావా లని కోరారు.అదే విధంగా మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంకు మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావలసి ఉందని తెలిపారు.పలు సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబం ధిత అధికారులు సమాధానం చెప్పా ల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## అందరి సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా : నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఫకీరునాయుడు వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 23, మేజర్ న్యూస్ : తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ కోదండరామ స్వామి ఆలయాలను అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మర్రొంద పకీరునాయుడు వెల్లడించారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం అనంతరం ట్రస్టు బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మర్రొంద ఫకీరు నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడారు.తనపై నమ్మకం ఉంచి తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా నియమించారని ఆనమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈసందర్భంగా ఫకీరు నాయుడు పునరుద్ఘాటించారు.అదే విధంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయమును దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు.

## ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్న 'ఉచిత బస్సు' రద్దీ



పాలకొండ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీ శక్తి' మహిళా లోకానికి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో ఈ పథకం అమలు తీరు సామాన్య ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ బస్ స్టేషన్ దీనికి నిదర్శనంగా మారింది. రద్దీ అమాంతం పెరిగినప్పటికీ, దానికి అనుగుణంగా కొత్త బస్సులను కేటాయించకపోవడం, ప్రస్తుత బస్సుల సంఖ్యను పెంచకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయమే అయినప్పటికీ, ఈ పథకం ప్రవేశపెట్టిన తర్వాత బస్సుల సంఖ్య పెరగకపోవడం వల్ల రద్దీ అమాంతం పెరిగిపోయిందని, దీని వలన నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రస్తుతమున్న బస్సు కోసం మిగిలి ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, పురుష ప్రయాణికుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. టికెట్ కోసం డబ్బు చెల్లించి కూడా బస్సులలో కనీసం నిలబడటానికి కూడా చోటు లేకపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పథకానికి ముందు ఇటువంటి రద్దీ సమస్యలు చాలా తక్కువగా ఉండేవని, ఇప్పుడు రద్దీ రెట్టింపు కావడంతో పురుష ప్రయాణికులు నిత్యం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డబ్బు కట్టినా సీటు దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన ఆవశ్యకత ఉందని ప్రయాణికులు ప్రభుత్వాన్ని, రవాణా శాఖను కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖ (ఏపీఎస్ఆర్టీసీ), పాలకొండ డిపో అధికారులు తక్షణమే స్పందించి, పెరుగుతున్న ప్రజల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. తద్వారా రద్దీని తగ్గించి, సామాన్య ప్రయాణికులకు ముఖ్యంగా డబ్బు చెల్లించి టికెట్ కొనుగోలు చేసే పురుషులకు సైతం సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించాలని పాలకొండ బస్ స్టేషన్ ప్రయాణికులు వేడుకుంటున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారులు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# ఉత్సాహంగా జరిగిన ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్ సీజన్ 6

**– భవిష్యత్ తరాలకు పచ్చదనంపై అవగాహనే లక్ష్యం**




**విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్ సీజన్ 6 ఇప్పుడు అద్భుతమైన విశాఖ సముద్రతీరం ు సిటీ ఆఫ్ డెస్టిని లో విజయవంతంగా సాగింది. రామకృష్ణ బీచ్ వద్దనున్న ప్రసిద్ధ వీఎంఆర్డీఏ పార్కు, వేలాది మంది రన్నర్లతో, పర్యావరణ ప్రేమికులతో నిండిపోయి ు ఫిట్నెస్, సంఘ బలం మరియు సస్టైనబిలిటీకి ప్రతీకగా మారింది. విశాఖపట్నం మారథాన్ కి ముందు లక్నో, చండీగడ్ మరియు భోపాల్ వంటి నగరాల్లో కూడా ఉత్సాహంగా గత వారాలలో నిర్వహించడం జరిగింది. నీలిరంగు సముద్ర తీరం, సుసంపన్నమైన ప్రకృతి, పర్యావరణమైన దృక్పథం కలిగిన విశాఖపట్నం ఈ మారథాన్ ఆలోచనగా ఉన్న – "రన్ ఫర్ గ్రీనర్ ఇండియా" కు అర్థవంతమైన వేదికగా నిలిచింది. 3,900 మందికి పైగా పాల్గొనగా ు ఫిట్నెస్ ప్రేమికులు, కుటుంబాలు, భారత నౌకాదళం మరియు రక్షణ బలగాల ప్రతినిధులు అందరూ ఒకే లక్ష్యంతో పరిగెత్తారు: తమ కోసం కాదు, భూమి కోసం. మారథాన్‌ను ఎస్‌బీఐ ప్రముఖులు ు శ్రీ రాహుల్ సంకృత్యా, ఉప ప్రధాన మేనేజర్ మరియు శ్రీ కె. ఉమా మహేశ్వరరావు, ప్రజాసంబంధాధికారి – జెండా ఊపి ప్రారంభించారు. వారి సమక్ష్యం ఎస్‌బీఐ భారతదేశాన్ని ఆరోగ్యవంతమైన, సుస్టేనబుల్ భవిష్యత్తు వైపు తీసుకెళ్లాలనే వాగ్దానాన్ని మరోసారి నొక్కి చెప్పింది. సుస్టేనబిలిటీకి కట్టుబడి, ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్ ప్రతి దశలో పర్యావరణహిత చర్యలను అమలు చేసింది. ఆర్గానిక్ టీ-షర్టు, మొలిచే బీబ్ నంబర్లు మరియు పునర్వినియోగ కాటన్ వస్త్రం గూడీ బ్యాగులు ద్వారా జీరో వేస్ట్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహించింది.

## శ్రీపదాలు పోటీలో ఉదండ్రావు రమణబాబుకు ప్రథమస్థానం



**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని "శ్రీపదాలు సాహితీ వేదిక" వారు రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన "చిత్రానికి శ్రీపదాలులి పోటీలో నరసన్నపేటకు చెందిన ఉదండ్రావు రమణబాబు ప్రథమస్థానంలో నిలిచి విజేత ప్రశంసా పురస్కారం అందుకున్నారు. శ్రీపదాలు సాహితీ వేదిక ప్రధాన అడ్మిన్ జె.వి.రాజు ,శ్రీపదాలు రూపకర్త అనుశ్రీ గౌరోజు , సుధారాణి,స్నేహలత , స్వాతికృష్ణ సమూహ సభ్యులు రమణబాబుకి అభినందనలు తెలియజేశారు. నరసన్నపేట మిత్రబృందం ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని రమణబాబుని శుభాకాంక్షలలో ముంచెత్తారు. వారందరికీ రమణబాబు తన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు నైతిక విలువలు కలిగి ఉండాలి

**– విశ్రాంత తహసిల్దార్ యు లింగరాజు**

**– ముగిసిన పద్మావతి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం**



**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత నైతిక విలువలు ,సమగ్రత అలవర్చుకోవాలని, ఇది కేవలం విద్యాపరమైన విజయానికి మాత్రమే కాకుండా సంపూర్ణ వ్యక్తిత్వానికి అవసరమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రిటైర్డ్ తహసిల్దార్ ఉప్పు లింగరాజు అన్నారు. ఆదివారం ఇందిరానగర కాలనీలో స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ, మహాభారతం వంటి పురాతన భారతీయ గ్రంథాల నుండి జీవితం, బాధ్యతలు మరియు సవాళ్లను ఎదుర్కోవడం గురించి నేర్చుకోవలసిన పాఠాలను ఉదాహరణలతో వివరించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి అచంచలమైన ఆత్మవిశ్వాసం, పట్టుదల అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, సిద్ధాశ్రమం అధ్యక్షులు పొట్నూరు కృష్ణారావు, ఉపాధ్యాయురాలు ఝాన్సీ , పిఓ కే రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శతవార్షిక జన్మదిన వేడుకలు



**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలు సందర్భంగా మారుతీ నగర్ సత్యసాయి సేవా సమితి నందు వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం ఓంకారము, సుప్రభాతము, 100 కొవ్వూతులతో ర్యాలీ, ప్రశాంతి పతాకావిష్కరణ, 100 మంది మహిళలచే సత్యసాయి వ్రతాలు, మధ్యాహ్నం 12 గంటలకు 2500 మందికి అన్న ప్రసాద వితరణ నారాయణ సేవ, సాయంత్రం నాలుగు గంటలకు మహానగర సంకీర్తన, రాత్రి 7 గంటలకు భజన , స్వామివారి జన్మదిన కేక్ కటింగ్, ఊయల సేవ, స్వామివారి హారతి తో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో మందిర కన్వీనర్ ఎం ఎల్ నాయుడు , రాష్ట్ర కళింగ వైశ్య డైరెక్టర్ జామి వెంకట్రావు , పాటోజు నాగేశ్వరరావు, తత్ర చిన్న జగ్గు నాయుడు, ఆర్ అప్పలస్వామి, ముద్దాడ గోపాల రావు ఎల్వి రమణ, జగదీశ్వరరావు, కోరాడ వాసుదేవరావు, లాడి శంకర్రావు, మాతృ శ్రీ రాజు, రత్న ప్రభ, ఆర్ నిర్మల మరియు మన సత్యసాయి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవం



**శ్రీకాకుళం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో బాబా వారి ఆచిత్రపటానికి అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, "సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలకు ఉచిత వైద్య సహాయం, విద్య, తాగునీటి ప్రాజెక్టులు, సేవా కార్యక్రమాలు అందించడం విశేషం. బాబా సేవామార్గం అనుసరణీయమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో గోపినాథ్, ఆర్ ఐ నరసింగరావు, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## జనసేన మండల స్థాయి విస్తృత సమావేశం



**ఎల్ ఎన్ పేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సుడా చైర్మన్ కొరికాన.రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని కోరారు.శనివారం ఎల్ ఎన్ పేట జంక్షన్ లో ప్రైవేటు కళ్యాణ మండపం నందు జనసేన మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం,సిద్ధాంతాలు పట్ల ప్రజలు మంచి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.వీటికి అనుగుణంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజలకు చేరువకావలని ఆయన తెలిపారు. యువతీ, యువకులు, మహిళలు తోపాటు వివిధ వర్గాల ప్రజలు పార్టీ పట్ల ఆసక్తి చూపుతున్నారని, వారిని పార్టీ లో చేర్పించి బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి లో పార్టీ పటిష్టంగా చేసి పార్టీ అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని కోరారు.ముందు గా సుడా చైర్మన్ రవికుమార్,జనసేన నాయకురాలు భవాని ను జనసేన నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో జనసేన మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తన పదవికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

**– మర్యాదపూర్వకంగా జిల్లా అధ్యక్షులను కలిసిన మురలీధర్**



**నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైయస్సార్సీపి కాళింగ విభాగ అధ్యక్షులు నియమింపబడిన ఆరంగి మురళీధర్ మబగాం క్యాంపు కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ను ఆదివారం గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ వైయస్సార్ సీపీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి , శ్రీకాకుళం జిల్లా వైయస్‌సీపీ అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు ధర్మాన కృష్ణచైతన్య నాపై చూపిన అభిమానం, నమ్మకంతో వైఎస్సార్ సిపి రాష్ట్ర కాళింగ విభాగం అధ్యక్షులు గా బాధ్యత అప్పగించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఈ పదవి రావడానికి నన్ను బలపరిచిన రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, పార్లమెంట్ పరిశీలకులు కుంభ రవిబాబు ,పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు,సీదిరి అప్పలరాజు ,జిల్లా పరిషత్ చైర్మన్ పీరియా విజయమ్మ ,మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి,గొర్లె కిరణ్, టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, ఆముదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్ లు సహకరించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై అభిమానులు చూపిన నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తల అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. తనకు ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా పనిచేసి పూర్తి స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎంపీపీలు , జడ్పిటిసిలు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు సభ్యులు హాజరయ్యారు.

# జనసేన పార్టీ బీమా చెక్కులు పంపిణీ



**పాయకరావుపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు,జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి చేతుల మీదగా నక్కపల్లి మండలం సీతంపాలెం గ్రామానికి చెందిన అల్లు సింహాద్రి,రాజయ్యపేట గ్రామానికి చెందిన మూసనా అప్పలరాజు,న్యాయంపూడికి చెందిన సిహెచ్.ఆనందరావులకు జనసేన పార్టీ క్రియాశీలక ఇన్సూరెన్స్ చెక్కులను అందించారు.

# ఘనంగా సత్య సాయి బాబా జయంతి



**మునగపాక, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల తహసీల్దార్ కార్యాలయంలో పుట్టపర్తి సత్య సాయి బాబా 100వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ ప్రకటించిన సందర్భంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, తహసిల్దార్ పి సత్యనారాయణ, ఇంచార్జ్ ఎంపీడీవో ఎం సోమరాజు ఆధ్వర్యంలో తిమ్మరాజుపేట సాయిబాబా సేవ సమితి పరివేక్షణలో 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్ల జయలక్ష్మి, సూపరిండెంట్ ప్రసాద్, రవి, వీఆర్వోలు పి సురేష్, కే రమేష్, సిహెచ్ జయకృష్ణ, ఎస్ కన్నారావు,ఎం నాగేంద్ర,ఎస్ పూర్ణ మహేష్,సముద్రం,ఎం రాము,, పంచాయతీ కార్యదర్శులు రమణ, గంగాధర్, ఎన్ రమేష్, ఆళ్ల వీరు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మలాడ వాసి వెంకటేష్ కు కోలాటం లో అవార్డు



**మునగపాక, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామానికి చెందిన మొల్లేటి ఉమా వెంకటేష్ కు విజయవాడలో ఆదివారం తెలుగు వెలుగు సాహితి వేదిక, శ్రీ మండలి వెంకట కృష్ణారావు సత జయంతి ఉత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ తెలుగు భాషా సాహితీ సాంస్కృత ఉత్సవాలు, లో గ్రామీణ ప్రాంతాల్లో కోలాటం నేర్పించడంలో, ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాల్లో సేవలు అందించడంలో, మహిళల భక్తులను ప్రసిద్ధి చెందిన ఆలయాలకు సేవ చేయుటకు తీసుకెళ్లడంలోనూ మొల్లేటి ఉమా వెంకటేష్ కు సేవలను గుర్తించి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కార్ అవార్డు ను, అందించి ఘనంగా సత్కరించారు, మొల్లేటి వెంకటేష్ కు ఈ నంది అవార్డు లభించునందున ,గ్రామస్తులు అభినందించారు.

# అరకులోయలో "మావోయిస్టుల బంద్ నిల్"



**అరకులోయ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** అరకులోయ పోలీస్ సర్కిల్లో మావోయిస్టుల బంద్ ప్రభావం కాన రాలేదు.సర్కిల్ పరిధిలోని అనంతగిరి, డుంబ్రిగుడ,అరకులోయ మండలాల్లో మావోయిస్టులు తలపెట్టిన బంద్ ప్రభావం ఎక్కడ కనిపించలేదు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టు కేంద్ర కమిటీ ఆదివారం భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. మావోయిస్టుల బంద్ పిలుపుకు ఈ ప్రాంతవాసులు స్పందించక పోవడం పట్ల యధావిధిగా కార్యకలాపాలు కొనసాగాయి.పర్యాటక కేంద్రాలు తెరచుకోగా, వ్యాపారస్తులు వ్యాపార లావాదేవీలను కొనసాగించారు.ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు వాహనాలు రోజువారి మాదిరిగానే సర్వీసెస్ చేపట్టాయి. మండలంలోని సుంకరమెట్టలో వారాంతపు రోజు ఆదివారం జరిగే సంతలో ఎప్పటి లాగానే క్రయవిక్రయాలు సాఫీగా జరిగాయి.ఈ ప్రాంతంలో మావోయిస్టుల బంద్ ప్రభావం లేకపోవడం,ఆదివారం పబ్లిక్ హాలిడే కావడంపట్ల పర్యాటక కేంద్రాలు సందర్శకులతో కళకళలాడాయి. మావోయిస్టులు బంద్ తలపెట్టినట్టు ముందుగా తెలిసినప్పటికీ పర్యాటకులు మాత్రం బంద్ విషయాన్ని పట్టించుకోకుండా రాకపోకలు సాగించారు.దీంతో బొర్రా గుహలు,గిరిజన సంస్కృతి మ్యూజియం, పద్మాపురం, కొత్తవలస ఉద్యానవన కేంద్రాలు, కటిక, తాడిగుడ, రణ జిల్లెడ, చాపరాయి జలపాతాలు, కాఫీ తోటలు, వుడెన్ బ్రిడ్జి, యు పాయింట్, మాడగడ సన్రైజ్ పాయింట్ వంటివి కితకిటలాడాయి. మావోయిస్టులు ముఖ్య నేతలను కోల్పోయి బంద్ కు పిలుపునిచ్చినప్పటికీ గిరిజన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు తమ స్వగ్రామాన్ని విడిచిపెట్టి ఎక్కడికి వెళ్లలేదు.బంద్ సందర్భంగా ఈ ప్రాంతంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఆంధ్రా- ఒడిస్సా సరిహద్దుల్లో గల అరకులోయ పోలీస్ సర్కిల్లో ప్రశాంత వాతావరణం ఉంది. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.అరకు లోయ ఘాట్ రోడ్డులో,ప్రముఖ పర్యాటక కేంద్రం పరిసరాలను పరిశీలించి సోదాలు నిర్వహించారు.బంద్ సందర్భంగా మావోయిస్టులు ప్రతీకార దాడులకు దిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికతో సర్కిల్లోని అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు.స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి నేతృత్వంలో అరకులోయ,అనంతగిరి, డుంబ్రిగుడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు జి.గోపాలరావు, శ్రీనివాసరావు,పాపి నాయుడు తమ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.

# దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ

**- మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కార్మిక వ్యతిరేక చట్టాలను లును రద్దు చేయాలి**

**- వై సి పి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు**



**అచ్చుతాపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర అనంతరం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తూ మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే విరమించుకోవాలి. వేతన బోర్డులో గతంలో కార్మిక సంఘాల నాయకులు సైతం సభ్యులుగా ఉండేవారు,కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన కార్మిక వ్యతిరేక చట్టాలతో కార్మిక సంఘాలకు వేతన బోర్డులో చోటు లేదు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. మన్మోహన్ సింగ్,వాజ్పేయి ప్రధానులుగా ఉన్న సమయంలో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని చూస్తే దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమం నడిచింది.40 కోట్ల మంది కార్మిక వర్గంపై మోడీ యుద్ధ భేరి మోగించాడు.బీహార్ ఎన్నికలు ముగియడంతో కార్మిక వ్యతిరేక చట్టాలను,కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో 85.86 లక్షల మంది అసంఘటితరంగ కార్మికులకు మోడీ తీసుకురానున్న నూతన చట్టాలు ఇబ్బందికరంగా మారుతాయి.ఉద్యోగ భద్రత,సమాన పనికి సమాన వేతన చట్టాలు హరించే పరిస్థితి నెలకొంటుంది.రాష్ట్రంలో ఇటువంటి చట్టాలను తీసుకురావడంతోనే 400 పైగా కంపెనీలు నేడు రాష్ట్రం నుంచి వెళ్ళిపోయాయి.మోడీ ఏ విధానం అనుసరిస్తే చంద్రబాబు రాష్ట్రంలో అదే విధానాలను అనుసరిస్తున్నాడు. కార్మిక వ్యతిరేక శక్తిగా చంద్రబాబు మారుతున్నాడు, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా ఈనెల 26వ తేదీన దేశ వ్యాప్తంగా కార్మికుల ఆందోళన జరగనుంది. ఈ ఆందోళనకు వై సి పి ట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది.రాష్ట్రంలో జరిగే ఆందోళనలో కార్మికులతో కలిసి పాల్గొంటాం.కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా కొనసాగిన వైఖరి చరిత్రలో లేదు.అని వై సి పి ట్రేడ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తోడు పిల్ల అప్పారావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తోడు పిల్ల అప్పారావు ఓ తెలిపారు

# గౌరీ పరమేశ్వరలను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**మునగపాక, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గౌరీ పరమేశ్వరి మహోత్సవానికి ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ మెంబర్లు ఎమ్మెల్యే విజయ కుమార్ ను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు, ప్రజలందరూ ఆధ్యాత్మిక దైవ చంతన కార్యక్రమాల్లో పాల్గొని ఐక్యమత్యంగా తెలుగు పండుగలు నిర్వహించుకోవాలని అన్నారు ఆయన వెంట నియోజవర్గ తెలుగుదేశం నాయకులు దొడ్డిశ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మొల్లేటి ఆనంద్, బిజెపి పార్టీ అధ్యక్షుడు మొల్లేటి జగదీష్, కూటమి నాయకులు మొల్లేటి వరహా రామకృష్ణారావు, సూరిశెట్టి శివాజీ,ఆడారి నూకి నాయుడు, కాంద్రేగుల రాము, కాంద్రేగుల సత్తిబాబు, పల్లె రాజు,మొల్లేటి గణేష్, కాంద్రేగుల శివాజీ,మొల్లేటి నాని, రాపేటి వెంకటరావు, సూరిశెట్టి శ్రీనివాస్, శిలపరిశెట్టి ఆది, కొణతాల సచిన్,మొల్లేటి దివాకర్, జనసేన నాయకులు పల్లి నర్సింగరావు, శరడం తౌడు బాబు, దాడి సత్యనారాయణ, మొల్లేటి పవన్ తదితరులు పాల్గొన్నారు



# టయోటా ఎక్స్‌పీరియన్షియల్ మ్యూజియం ప్రారంభం

**విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** టయోటా కిర్లోస్కర్ మోటార్ టెమ్ (టయోటా ఎక్స్‌పీరియన్షియల్ మ్యూజియం)ను ప్రారంభించింది. ఇది టయోటా స్థాపించిన తొలి జీవనశైలి మరియు సాంస్కృతిక కేంద్రం. భారతీయ తత్వశాస్త్రం, జపనీస్ సంస్కృతి, అధునాతన సాంకేతికతలను ఒకే వేదికపైన సమన్వయం చేస్తుంది. బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏషియాలోని టెమ్, మొబిలిటీ మరియు ఇన్నొవేషన్ వాహనాలను మించి జీవన విధానంలోనూ ప్రభావం చూపుతాయని టయోటా విశ్వసించే దృక్పథాన్ని ప్రతిఫలిస్తుందని టికేయం ప్రతినిధి తడాషి అసజుమా వెల్లడించారు. మాల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 8,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందించిన టెమ్, ఐదు ఇంద్రియాలను ఉత్తేజపరిచే ప్రత్యేక అనుభవాన్ని అందిస్తుందని, ఆకర్షణీయ దృశ్యాలు, ప్రశాంతమైన శబ్దాలు, సొగసైన సువాసనలు, ఆహ్లాదకరమైన స్పర్శానుభూతులు మరియు జపనీస్ మినిమలిజాన్ని భారతీయ వెచ్చదనంతో మేళవించే రుచులు ఇక్కడ ఉంటాయన్నారు. టయోటా కిర్లోస్కర్ మోటార్ 'టయోటాలో, హ్యాపీయర్ పాత్స్ టుగెదర్ ను సృష్టించాలనే మా దృష్టి మోబిలిటీకి మాత్రమే పరిమితం కాదు. అది ప్రజలు, సంస్కృతులు మరియు భావోద్వేగాలను కలుపుకుపోయే స్ఫూర్తిదాయక అనుభవాలను నిర్మించడం గురించి అని చెప్పారు. టెమ్ ద్వారా, ఆ స్ఫూర్తిని ప్రతిబింబించే విశిష్టమైన, చిరస్మరణీయ అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యం దిశగా సాగుతుందన్నారు.



# సేవా మార్గాన్ని అనుసరించాలి

**– భగవాన్ సత్యసాయి 100వ జయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** లవ్ ఆల్, సర్వ్ ఆల్" అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు అన్న భగవాన్ సత్యసాయి బాబా వారి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి, మానవసేవే మాధవ సేవగా జీవితాన్ని గడపాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని ప్రధాన సత్యసాయి బాబా ఆలయంలో ఘనంగా జరిగిన బాబావారి శత జయంతి (100వ జన్మదిన) వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వామివారి విగ్రహానికి పూలమాలవేసి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి జన్మదిన కేకును కత్తిరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించిందని, పుట్టపర్తిలో జరిగే వేడుకల్లో రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. కరువు సీమలో మంచినీరు, ప్రపంచస్థాయి విద్య, ఉచిత వైద్య సేవలను అందించిన మహనీయుడు సాయిబాబా అని కొనియాడిన మంత్రి, ఆయనను పూజించడం అంటే ఆయన ఆచరించి చూపిన సేవా మార్గంలో పయనించడమేనని పేర్కొన్నారు. భావితరాలకు ఆదర్శమూర్తుల జీవితాలను తెలియజేస్తున్న తల్లిదండ్రులను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, సత్యసాయి సందేశంతో ప్రేరణ పొందిన భక్తులు దేశ విదేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి స్ఫూర్తి నిలిచారని పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా, ప్రతి సోమవారం జిల్లా పరిషత్తు వద్ద వినతుల కార్యక్రమములో దాదాపు 200 మంది అర్జీదారులకు భోజనాలు అందించడం, గత 15 సంవత్సరాలుగా పెద్ద ఆసుపత్రి వద్ద నిరంతరంగా భోజనాలను ఏర్పాటు చేయడం వంటి సేవలను కొనియాడారు. విపత్తులు, తుఫానుల వంటి సమయాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేపడుతున్న వాలంటీర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం చివరలో స్వామివారికి హారతి నిర్వహించారు. ఈ వేడుకల్లో డి.ఆర్.ఓ. లక్ష్మణమూర్తి, ఆర్.డి.ఓ. సాయి ప్రత్యూష, ఆలయ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు అందవర ప్రసాద్ సహా పలువురు ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు



**సరుబుజ్జిలి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం వేణంపేట – అక్కులపేట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం ఓంకార సుప్రభాత, నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సత్యసాయి మందిరంలో సత్యసాయి వ్రతాలు, పూజలు, అభిషేకాలు జరిపారు. ఆమదాలవలస పట్టణానికి సమీపంలో ఉన్న తాళ్లవలస కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులతో సత్యసాయి జన్మదిన వేడుకల కేక్ ను కట్ చేశారు. ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, జిల్లా విద్యా జ్యోతి ఇంచార్జి ఎం. జనార్ధనరావు చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.అనంతరం స్వామి వారికి ఊయల ఉత్సవం నిర్వహించి, 100 హారతులతో మంగళ హరతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంస్థ పెద్దలు, జిల్లా పదాదికారులు, సమితి ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

**– ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలి**

**– బిజెపి పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**– ఘనంగా టెక్కలి బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం**



**టెక్కలి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** బిజెపి పార్టీని మండలంలో అభివృద్ధి చేస్తూ కలిసికట్టుగా బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు అన్నారు. టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి నూతన కార్యాలయం ను ఆయనతోపాటు నియోజకవర్గ ఇన్చార్జ్ అట్టాడ రవిబాబ్జి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలని అన్నారు. పార్టీ గుర్తింపు పార్టీ కార్యాలయమే అని పేర్కొన్నారు. కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళుతూ ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తల పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం అడుగులు వేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలలో అవకాశం ఇచ్చినంత మేరకు ఎన్నికలలో మన కార్యకర్తలు నిలబడి అన్నీ సీట్లు గెలిచే విధంగా ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, బిజెపి పార్టీలో మనం అందరం భాగ్యస్వాములు కావడం మనకి గర్వకారమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరీ నరేంద్ర,యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు,నియోజవర్గ నాయకులు సర్పంచి అన్నెపు ఉమామహేశ్వరరావు, సర్పంచి చెంతాడ శ్రీను,జనరల్ సెక్రెటరీలు శాసన పూరి శ్రీను,నేతింటి రాజారావు, ఉపాధ్యక్షులు ఆకు ప్రకాష్ రావు,వడిస బాబురావు(ఆర్మీ), పిట్ట రామ్మోహన్, నాగేంద్ర,కామేశ్వర్ రెడ్డి,కుమారి, కృష్ణవేణి మూడు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల కళకు తగ్గుతున్న ప్రోత్సాహం

**– కళాకారులను సన్మానించిన నరసింహ స్వామి దేవాలయకమిటీ**



**కొత్తూరు, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** రంగస్థల కళకు రాను రాను తగ్గిపోతున్న ఆదరణ కాపాడు కోవాల్సిన అవసరం ఉందని స్వయంభూ శ్రీ నరసింహ స్వామి దేవాలయం కమిటీ నేత గోగుల వర ప్రసాద నాయుడు అన్నారు. ఈ కళను ప్రోత్సాహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కళకు ఆదరణ తగ్గి పోతున్నందున, దీనిపై ఆధార పడుతున్న అనేక కుటుంబాలు రోడ్డున పద్దాయన్నారు. పాలకులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసికొని వచ్చి వారికి తగిన ప్రోత్సాహం కల్పించి నాటక రంగం అభివృద్ధి చేయాల్సినఉందన్నారు. దీనిని గుర్తించి ఆలయకమిటి నిర్వాహకులు రెండు వందల మంది నాటక రంరులను సన్మానించి గౌరవించింది. జిల్లా నలుమూలలు నుండి వచ్చిన కళాకారులను కమిటీ సభ్యులు దుస్సాలువ తో కప్పి మెమోంటు లను అందజేసింది. కార్యక్రమ లో కమిటీ యాజమాన్య సభ్యులు గోగుల ప్రసాద నాయుడు, ఇప్పిలి జానకి రామయ్య, ఆశపు ముకుంద శెట్టి భానోజీరావు, పిన్నింటి రామారావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టూరు లో సత్యసాయి శత జయంతి వేడుకలు

**కొత్తూరు, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సూచించిన ధర్మమార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు. మెట్టూరు పురవీదుల్లో ఆయన విగ్రహాన్ని ఊరేగింపునిర్వహించారు. బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. గతంలో బాబా మందిరానికి గెడ్డవలస పది వేలరూపాయలు విరాళం అంద జేశారు. జేమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్ శత జయంతి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



# ఘనంగా భగవాన్ సత్య సాయి బాబా శతవర్ష వేడుకలు

**హిరమండలం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** హిరమండలం లోని కోట్ని వీధి లో వెలసిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి సేవ నిలయంలో, సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా శత వర్ష వేడుకలు నిర్వహించబడ్డాయని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారని, ఈ సందర్భంగా మహాప్రసాద వితరణ, నగర సంకీర్తన, మహా సంకీర్తన. నిర్వహించుకుని అనంతరం స్వామి వారికి కేక్ కటింగ్,సమర్పణ మొదలగు కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయని సేవా సమితి కన్వీనర్ ఊన్న వెంకటరమణ తెలిపారు.



# తహసీల్దార్ వివాదానికి ఇప్పటికైనా తెరపడేనా

**– డి టి గా డెప్యూటేషన్ పై మురళీకృష్ణ నియామకం**

**కొత్తూరు, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కొత్తూరు మండలవర్గ రాజకీయాల్లో చిక్కుకొన్న తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ వివాదం, జిల్లా జాయింట్ కలెక్టర్ తీసుకొన్న చర్యలతో సమసిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి. బాలకృష్ణ తీసుకొన్న చర్యలు పెనం మీద నుండి పొయ్యిలో పడిన చందంగా ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. కొత్తూరు డెప్యూటీ తహసీల్దార్ గా వజ్రపుకొత్తూరు డిటి గా పని చేస్తున్న కె మురళీ కృష్ణ ను డెప్యూటేషన్ పై నియమించారు.ఇక్కడ పనిచేస్తున్న డిటి రషీద్ టెక్కలి ఆర్డీఓ కార్యాలయం సూపరెండెంట్ గా డెప్యూటేషన్ పై వెళ్లారు. ఆయన మళ్ళీ కొత్తూరు రావడానికి సుముఖం గా లేక సెలవు పై వెళ్లడం తో మురళీ కృష్ణ డెప్యూటేషన్ అనివార్యమైంది. ప్రస్తుతం తహసీల్దార్ గా పనిచేస్తున్న బాలకృష్ణ వివాదంలో చిక్కుకోవడం తో జిల్లా జాయింట్ కలెక్టర్ దీర్ఘకాలిక సెలవు పై పంపించినట్లు తెలిసింది. అయితే డిటి మురళీకృష్ణకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించలేదు. ప్రస్తుతం మండల సర్వేయర్ గా పనిచేస్తున్న గవరయ్య ను డెప్యూటేషన్ పై సంతబొమ్మాళి బదిలీ చేయగా అక్కడ పనిచేస్తున్న సర్వేయర్ డి సుభాష్ ను డెప్యూటేషన్ పై కొత్తూరు సర్వేయర్ గా నియమించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లో ప్రోటోకాల్ పై వైస్ పసిడెంట్ తులసీ వర ప్రసాదరావు ను తహసీల్దార్ బాలకృష్ణ ప్రశ్నించడం, తలెత్తిన వివాదం లో మండల తెలుగుదేశం పార్టీ రెండు గా చీలిపోయి ఒక వర్గం తహసీల్దార్ మద్దత్తు గా నిలువగా మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.



## గ్రంథాలయ వార్షికోత్సవాల్లో పోటీల్లో మెరిసిన శ్రీభవానీ విద్యార్థులు



**అచ్యుతాపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ 58వ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో శ్రీభవాని విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వ్యాసరచన సీనియర్స్ విభాగంలో కుందన ప్రథమ స్థానం, ఎల్.జాహ్నవి ద్వితీయస్థానం, సహస్ర తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. చిత్రలేఖన సీనియర్స్ విభాగంలో కె. గంగా గ్రీష్మ ప్రథమ, కె. పవని ద్వితీయ, బి. వర్షిణి తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు శనివారం సాయంత్రం పాఠశాల వ్యవస్థాపకులు కూండ్రపు మూర్తి ప్రసాద్, ప్రిన్సిపాల్స్ రాంకుమార్, సుష్మా అభినందించారు. అద్భుత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్వి. రమణ, పాఠశాల లైబ్రేరియన్ సుబ్బారావు పాల్గొన్నారు.

## జిల్లా చెకుముకి పోటీల్లో శ్రీ భవాని విద్యా నికేతన్ కాంతివంతమైన విజయం




**అచ్చుతపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** 2025 శ్రీ భవాని విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థినులు కుందన, సహస్ర చెకుముకి విజ్ఞాన పోటీల్లో మరో అద్భుత విజయాన్ని సాధించారు. అనకాపల్లి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఈ ముగ్గురు విద్యార్థినులు ప్రథమ బహుమతి పొందుతూ అందరి ప్రశంసలను అందుకున్నారు. ఈ జయంతో వారు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. విజ్ఞాన పరమైన ప్రతిభ, విశ్వాసం మరియు కృషితో ముందుకు సాగుతున్న ఈ విద్యార్థినులు పాఠశాల చైర్మన్ మూర్తి ప్రసాద్ ప్రిన్సిపాల్ బి సూర్య కుమార్ పాఠశాలకు గర్వకారణం అన్నారు ఈ సందర్భంలో పాఠశాల మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ "మన విద్యార్థులు విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిస్తున్నారని గర్వంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే జోష్‌తో ముందుకు సాగాలి" అని అభినందనలు తెలిపారు. మీరు జయించినది ఒక పోటీ కాదు జ్ఞాన ప్రపంచంలో మీ స్థానం! రాష్ట్ర స్థాయిలో వారు మరింత మెరుస్తారని అందరూ ఆశాభావం వ్యక్తంచేశారు.

## సత్య సాయి భగవాన్ 23వ జన్మదిన సందర్భంగా వృద్ధులకు దుప్పట్లో రగ్గులు బియ్యం పంపిణీ

**అచ్చుతాపురం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** నవంబర్ 23 భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి పురస్కరించుకొని ఉదయం మడుతూరు శివాలయంలో కేక్ కట్ చేసి వృద్ధులకి దుప్పట్లు రగ్గులు బియ్యం జాతీయ అవార్డు గ్రహీత పివిస్టి పట్నాయక్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం మడతూర్ భజన మండలికన్వీనర్ ప్రసాద్ గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు మరియు హరిపాలెం లో కూడా బాబా గారిసత జయంతి పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు



## అధికారికంగా సత్య సాయి బాబా సత జయంతి వేడుకలు



రావికమతం నవంబర్ 23 మేజర్ న్యూస్ : పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల ప్రత్యేక అధికారిణి సుజాత తాసిల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సత్య సాయి బాబా చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. అనంతరం బుచ్చయ్యపేట మండలం సేదయ్యపేట అనంతరం బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట గ్రామానికి చెందిన సత్య సాయిబాబా డి వో టి యలమర్తి సతీష్ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా బాలవికాస కేంద్ర సభ్యులు బాబాను స్తుతిస్తూ భజన చేశారు. ఈ గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## జనసేనపార్టీ భీమా చెక్కులు అందజేత



**నక్కపల్లి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు,జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి చేతుల మీదగా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన మునస అప్పలరాజు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. క్రియశీల సభ్యత్వం ద్వారా ఈ రోజు మంగళగిరి ఆఫీసులో అప్పలరాజు కుటుంబానికి ఐదు లక్షలు చెక్కను అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్కపల్లి మండలం ప్రధాన కార్యదర్శిబొంది గుర్రన్న , గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు ( బుజ్జి) ,పిక్కి చిన్నారి, పిక్కి కిరణ్. పిక్కి గోపి,పిక్కి కోటి ,బొందలపు అప్పలరాజు పాల్గొ న్నారు.

## కళ్యాణపులోవ రిజర్వాయర్లో యువకుడు గల్లంతు

**రావికమతం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** రిజర్వాయర్ లోకి స్నానానికి దిగిన యువకుడు గల్లంతయ్యారు. మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన గుమ్మడి వాసు 29 ట్రాక్టర్లో కూలీగా పనిచేస్తున్నారు. తన సహచర ముగ్గురు కూలీలతో ఆదివారం కళ్యాణపులోవ వెళ్లి రిజర్వాయర్లోకి స్నానానికి దిగారు. వాసు తప్ప మిగిలిన కూలీలు గట్టుకు చేరుకున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ వాసు ఆచూకీ రిజర్వాయర్లో కనబడలేదు. దీంతో గల్లంతైన విషయాన్ని కొత్తకోట పోలీసులకు సహచర కూలీలు సమాచారం అందించారు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు రిజర్వాయర్లో గాలింపు చర్యలు. చేపట్టారు. చీకటి పడినప్పటికీ వాసు ఆచూకీ లభ్యం కాకపోవడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. ఈ విషయమై కొత్తకోట ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గల్లంతైన వాసు కు ఫిట్స్ వ్యాధి ఉందన్నారు అతను ధరించిన బట్టలు మొబైల్ ఫోను రిజర్వాయర్ గట్టుమీద ఉండడంతో మొదటగా బహిర్భూమికి వెళ్లారని సమీప ప్రాంతం లో వెతికే మన్నారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో రిజర్వాయర్లు కూడా గాలిస్తున్నామని తెలిపారు. ఆచూకీ కోసం వాసు తండ్రి రామారావు, తల్లి రుక్మిణి ఆందోళన చెందుతున్నారు.



## నాగులపల్లి లో రాయల్ క్లబ్ బాక్సింగ్




**మునగపాక, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి గ్రామంలో రాయల్ క్లబ్ బాక్సింగ్ ఇన్స్టిట్యూట్ ని యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ప్రారంభించడం జరిగింది దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాక్సింగ్ వ్యాయామం కబడ్డీ వాలీబాల్ వంటి గేమ్స్ టీనేజ్లో నేర్చుకోవడం ద్వారా యువత ఆరోగ్యంగా ఉండడం. అదే విధంగా గేమ్స్ లో నెంబర్ వన్ లా నిలిస్తే సేమ్ టైం విద్యకి ఎంత ప్రాధాన్యం ఉంటుంది.. క్రీడాకారుడు యొక్క సర్టిఫికెట్స్ కూడా అంతే విలువ ఉంటుందని అన్నారు, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరాహ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా, సమయం వృధా కాకుండా, కిక్ బాక్సింగ్ లో టెక్నిక్స్ తెలుసుకొని దీని ద్వారా ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరాహ. నాగులపల్లి ఉపసర్పంచ్ గోసాల గోవింద్ రాయల్ క్లబ్ నిర్వాహకుడు రేగాని భాస్కర్ రావు అనకాపల్లి పార్లమెంట్ తెలుగు అధికార ప్రతినిధి మల్ల రాజేష్. హై స్కూల్ కమిటీ చైర్మన్ పోలమర శెట్టి మురళి నూకాలయ్య,సీనియర్ బాక్సింగ్ కోచ్. మైలిపెల్లి సత్యనారాయణ ఓరుగంటి భాస్కరరావు నేతల రాజు. మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీ నగరం, శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సురేంద్ర పిలుపుమేరకు అనకాపల్లి అక్కినేని నాగచైతన్య, అఖిల్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్. భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం, చీరలు, దుప్పట్లు, పళ్ళు, రొట్టెలు, చెప్పులు, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి 82వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, అనకాపల్లి బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సంతోష్, అనకాపల్లి పట్టణ నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు సిహెచ్ అవతారం (అవ్వ) పాల్గొని ఇరువురి చేతుల మీదగా అందజేశారు. అనంతరం అభిమానుల సమక్షంలో అక్కినేని నాగచైతన్య జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ట్రస్ట్ ప్రతినిధుల్ని సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగన్నాథ్ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి, టిడిపి 82వ డివిజన్ అధ్యక్షులు డాడీ జగన్, అనకాపల్లి అక్కినేని అభిమానులు షేక్ రియాజ్, మువ్వల రాజు, రమణ, శీను, కృష్ణ, సయ్యద్. షాజహాన్ ఉమా, కిరణ్, ప్రసాద్, మధు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు వాసికి ఘన సన్మానం




నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతి సమితి మరియు ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలో 22 23 తేదీలలో నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో విజేత గా నిలిచిన శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన గేదెల నీలయ్య ,ఎం. ఏ(తెలుగు) పాల్గొన్నారు . ఈ సందర్భంగా మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహణలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనం లోని పాల్గొని "నవయుగ వైతాళికుడు గురజాడ అనే అంశంపై కవితా పఠనం చేశారు" ముగింపు సభలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ , డిప్యూటీ కలెక్టర్ ఎస్ ఇలక్య , మల్లి తీగ సంస్థ వ్యవస్థాపకులు కలిమి శ్రీ ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ఎన్సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నరసన్నపేట, నవంబర్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేట పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్. సి. సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్. సీ.సీ ఆఫీసర్ దంత లక్ష్మణ రావు ,ఎన్. సి. సి గర్ల్స్ కేర్ టేకర్, తులసి ఆధ్వర్యం లో 100 మంది క్యాడెట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు గా పూర్వపు ఎన్సిసి ఆఫీసర్ సాయి శ్రీనివాస్ శర్మ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వెలమల కామేష్ , ఉపాధ్యాయులు టి ఉపేంద్ర, బి రాజేంద్ర నాయుడు, టి. గణేశ్వర రావు హాజరు అయినారు ఎన్. సి. సి క్యాడెట్స్ డ్రిల్స్, పిరమిడ్ విన్యాసాలు చాలా ఆకట్టుకున్నాయి ఎన్సిసి నినాదం యూనిటీ అండ్ డిసిప్లిన్ ప్రాముఖ్యతను అర్థాన్ని అవసరాన్ని దేశ రక్షణ లో సైనికుల పాత్ర ను దేశ సేవ కు క్రమశిక్షణ కలిగిన నేటి ఎన్సిసి క్యాడెట్స్ రేపటి సైనికులు గా తయారు అవ్వాలని ముఖ్య అతిథి గా విచ్చేసిన సీనియర్ ఎన్సిసి ఆఫీసర్ పూర్వపు ఏ ఎన్ ఓ ఎస్.సాయి శ్రీనివాస్ శర్మ క్యాడెట్స్ కు సూచన చేశారు.

## మావోయిస్టుల బంధు తో నిలిచిన ఆర్టీసీ బస్సులు

పెదబయలు, నవంబర్ 23, మేజర్‌న్యూస్: మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఈద్దు ఎన్కౌంటర్ కు నిరసనగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ పిలుపు నేపథ్యంలో భాగంగా పెదబయలు మండల కేంద్రంలో ఆదివారం బంధు ప్రభావం కానరాలేదు బందు కారణంగా మారుమూల ప్రాంతాలలో సర్వీసులోకెళ్లే ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేశారు మండల కేంద్రంలోనే బస్ సర్వీస్ లను తి రిగాయి లక్ష్మీపేట, బొంగరం,భూసిపుట్ పంచాయతీ కేంద్రాలలో వెళ్ళు బస్సు సర్వీసులను నిలుపుదల చేశారు మండల కేంద్రంలో యధావిధిగా వర్తకులు షాపులను తీసి వ్యాపారల విధులు కొనసాగించారు ప్రైవేటు వాహనాలను యధావిధిగా సర్వీసులు కొనసాగించాయి. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే ప్రైవేటు వాహనాలు మండల కేంద్రంలో సర్వీసులకు రాకపోవడంతో మారుముల ప్రాంతాల వాసులు బందు పాటించారనే తెలుస్తుంది బంధు కారణంగా మండల కేంద్రంలో పోలీసులు వివిధ ప్రాంతాలలో గస్తి నిర్వహించారు భారత్ బంద్ ప్రశాంతంగా ముగిసింది.

## ఎంపీ సీఎం రమేష్ కు మాతృవియోగం

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 23, మేజర్‌న్యూస్: అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయనకు మాతృవియోగం కలిగింది. సీఎం రమేశ్ తల్లి రత్నమ్మ(82) ఆదివారం హైదరాబాదులో కన్నుమూశారు. రత్నమ్మ వృద్ధాప్య సంబంధిత సమస్యలతో తుదిశ్వాస విడిచారు.ఆమె భౌతికకాయాన్ని ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి కడప తరలించనున్నారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ కడప జిల్లా



యర్రగుంట్ల మండలం పొట్లదుర్తిలో రత్నమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సీఎం రమేష్ కు మాతృవియోగం కలగడంతో తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, బీజేపీ నాయకులు తమ సంతాపంను తెలియజేశారు.

## నంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు



అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 23, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి బాబా చిత్రపటానికి పుష్పమాలు సమర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, గవర కార్పొరేషన్ చైర్మన్, డిఆర్ఓ, సత్యసాయి ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అప్పలనాయుడు, సత్యసాయి భక్తులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు సేవ, ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం వంటి మానవ విలువలకు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. బాబా సేవా తత్వాన్ని అనుసరిస్తూ అనకాపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భజనలు, కీర్తనలు నిర్వహించగా మహా మంగళహారతితో కార్యక్రమం ముగిసింది. అనేక శాఖల అధికారులు, సాయి భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో నాయకులు కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్న ఇన్సూరెన్స్




అనకాపల్లి, నవంబర్ 23, మేజర్‌న్యూస్: జనసేన పార్టీలో క్రియాశీలక నాయకులు, కార్యకర్తలకు సమోదు కార్యక్రమం సమయములోనే వారికి ఇన్సూరెన్స్ చేయడంతో ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం పొందిన వారి కుటుంబాలకు పార్టీ నుండి అందిస్తున్నారు ఇదే రీతిన ఆదివారం తాడేపల్లి లో గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదెల నాగాబాబు చేతుల మీదుగా అనకాపల్లి నియోజకవర్గం కోదూరు పంచాయతీ గొల్లపేట గ్రామానికి చెందిన పల్లా నాగరాజు కుటుంబానికి ప్రమాద బీమా 5లక్షలు రూపాయల చెక్కులను అందించారు. అనకాపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి లు నియోజకవర్గం లో ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్తకు ఇన్సూరెన్స్ ను చేయించారు.

## సందడిగా సాగిన టెక్కలి డ్రగ్ ట్రేడ్ వనభోజన మహోత్సవం



టెక్కలి, నవంబర్ 23, మేజర్ న్యూస్: టెక్కలి మండలంలో తేలినీలాపురం గ్రామం పక్షుల విహార కేంద్రం లో ఆదివారం టెక్కలి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సందడిగా వనభోజన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శిష్టు జగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ దుకాణ నిర్వహణలో ఎటువంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఔషధ చట్టాన్ని అనుసరించి మందులు విక్రయించాలని ఆయన తెలిపారు. పోటీతత్వంలో ఎటువంటి ఈర్ష్య భావాలు లేకుండా వ్యాపారాలు జరపాలని హోల్ సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్ సోదరులకు ఆయన కోరారు. అలాగే పలు సమస్యలపై చర్చిస్తూ సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, నౌపడ, పూండి, పాతటెక్కలి, పొల్లాడ, అల్లాడ, దండుగోపాలపురం, నదిగాం, తామరపల్లి, కొత్తపేట తదితర పరిసర గ్రామ ఔషధ దుకాణ యజమానులు పాల్గొనడంతో తేలినీలాపురం లో పిక్నిక్ సందడి చోటు చేసుకుంది. కెమిస్ట్ సోదరులు అందరూ హాజరై మధ్యాహ్నం వన భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. అలాగే కొందరు కెమిస్ట్ సోదరులు ఆటపాటలతో సందడి చేశారు. దీనికంటే ముందు మృతి చెందిన కెమిస్ట్ సోదరులకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్

- దరఖాస్తు కి ఆఖరు తేది 26.11.2025
- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, వి.ప్రసన్న వెంకటేష్

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 23, మేజర్‌న్యూస్: ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సి సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

## పురుడు పోసిన 108 సిబ్బంది

కొయ్యూరు, నవంబర్ 23, మేజర్‌న్యూస్: ముకుడుపల్లి గ్రామానికి చెందిన బోనంగి కందేరమ్మ పురిటి నొప్పులుతో బాధపడుతుండగా, గ్రామస్తులు 108 అంబులెన్సుకి ఫోన్ చేసారు. తక్షణమే స్పందించిన కొయ్యూరు 108 అంబులెన్సు సిబ్బంది ముకుడుపల్లి గ్రామానకి చేరుకొని, ఈ ఏం టీ ఈశ్వరరావు, పైలట్ హరిప్రసాద్ లు ఆమె ఇంటివద్ద పురుడుపోసారు. కాగా బోనంగి



కందేరమ్మ పండంటి మగబిడ్డ జన్మించడం జరిగింది. మెరుగైన వైద్యం కొరకు ఆమెను దగ్గరలో ఉన్న రాజేంద్రపాలెం ఆసుపత్రికి తరలించారు . కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## 10 వ వార్డు లో నాగవంశీయులకు సత్కారం

### - గాడు అప్పలనాయుడును సత్కరించిన నాగవంశం సంఘం



**ఆరిలోవ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు, ఆదర్శ నగర్ నాగావంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టినటువంటి బీసీ కార్పొరేషన్ లో భాగంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో బీసీ నాగావంశంకార్పొరేషన్ డైరెక్టర్ గాగాడు అప్పలనాయుడు, గవర్నమెంట్ప్లీడేర్గాగా బుగత సత్యనారాయణ, సూరల సత్యారావు, గాడు సన్యాసి నాయుడు కు పదవులు ఇవ్వడంతో నాగవంశం సంఘ సభ్యులు సత్కార సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాగావంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ముని మోహన్ కృష్ణ, బుగత నర్సింగ్ రావు, కంటూ బోతు శ్రీనివాసరావు, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ,అమానపువీర్రాజు, అమానపు సూరిబాబు, కాళ్ళ శివ స్వామి నాయుడు, కాళ్ల సన్యాసినాయుడు, కనకల జగన్నాధం , బీటి. నాయుడు ,కె జి నాయుడు, కమిటీ సభ్యులు హాజరై శాలువా కప్పి, సత్కరించి అభినందనలు తెలియజేశారు.


## ఘనంగా సండే స్కూల్ చిన్నారుల ప్రత్యేక ఆదివారం



**గోపాలపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 90 వ వార్డు లక్ష్మీ నగర్ ఎఫ్ బ్లాక్ లో గల సేవియర్ లూథరన్ చర్చ్ లో ఫేరీష్ పాస్టర్ రెవరెండ్ లంకపల్లి జాకబ్ రాజు ఆధ్వర్యంలో కె.జెస్సికా అధ్యక్షతన సండే స్కూల్ చిన్నారుల ప్రత్యేక ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధనను పి.రాజ్ ప్రకాష్ నిర్వహించగా సండే స్కూల్ పిల్లలు ప్రత్యేక గీతాలు, ఆలపించి బైబిల్ పఠనం చేశారు. అనంతరం క్రీస్తు నందు బలవంతులై ఉండుడి అనే అంశంపై వాక్య సందేశాన్ని కోనాల స్టీఫెన్ సన్, కొరమాటి.ఇషికా అందించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ క్రీస్తు నందు విశ్వాసం మరియు విశ్వాసంతో కూడిన క్రియల ద్వారానే నిజమైన బలం లభిస్తుందని తెలిపారు.అ అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సండే స్కూల్ చిన్నారుల ప్రత్యేక ఆదివారాన్ని ఉత్తమంగా తీర్చిదిద్ది విజయవంతం చేయడానికి కృషి చేసిన సండే స్కూల్ టీచర్లు కె. ప్రియాంక, కె.బ్యూల,ఎస్.రోనీ స్నికిత లను చర్చ్ పాస్టర్ జాకబ్ రాజు, పిసిసి మెంబెర్స్, మహిళా విభాగం, సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబెర్స్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై జింకలు హల్చల్..!!

**విశాఖ సిటీ : నవంబర్ 23 : మేజర్‌న్యూస్:**



విశాఖ ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్ సమీప జాతీయ రహదారిపై జింకలు రోడ్డుమీద హల్చల్ చేసాయి. ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. పలువురు అటుగా వెళుతున్న ప్రయాణికులు జింకపిల్ల ఫోటోను తమ చరవాణిలో బంధించి ప్రసార మాధ్యమాలకు పంపించారు. జూ ప్రహరీ గోడ దాటుకొని కంచెను తొలగించి బహిరంగ ప్రదేశంలో కనబడడంతో అందరూ అవాక్క య్యారు. ఎండాడ నుండి విశాఖకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఆ ప్రదేశంలో ఆగి ఫోటోలు తీసుకున్నారు. అయితే దీని వెనుక జూ సిబ్బంది నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కనిపిస్తున్నట్లు తెలియవస్తుంది. సాధారణ జీవి జింక అయినప్పటికీ అదే క్రూర మృగాలు కూడా బయటకు వస్తే పరిస్థితి ఏమిటని ప్రత్యక్ష సాక్షులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మేల్కొని విశాఖ జూలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

### -రాజ్యాంగ దినోత్సవ మహా సదస్సులో ప్రొఫెసర్ కంచె ఐలయ్య




**విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దళిత బహుజనులపై ఉందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య షెపర్డ్ పిలుపునిచ్చారు. నగరంలోని రామాటాకీస్ రోడ్ లో గల అంబేద్కర్ భవన్ లో ఆదివారం భీమ్ సేన వార్ ఆధ్వర్యంలో "ఈ రాజ్యాంగం లేకుండా భారతదేశం మనుగడ సాగిస్తుందా?" అంశంపై సదస్సు నిర్వహించారు . ఐలయ్య మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల రక్షణ కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అనేకమంది జాతీయ నాయకులు ఉన్నప్పటికీ వారెవరికీ ఆనాడు రాజ్యాంగం వ్రాసే సత్తా లేదన్నారు. ఆర్ఎస్ఎస్ ,బిజెపి పాలకులు రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తెచ్చే కుట్ర సాగుతున్నారు. దేశాన్ని పాలించేది నరేంద్ర మోడీ, అమిత్ షా కాదని ఆదానీ , అంబానీ అని పేర్కొన్నారు. ప్రముఖ జర్నలిస్టు తులసి చందు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు కాజేయడం కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్ర సాగుతుందన్నారు .ప్రభుత్వ కార్పొరేట్ విధానాలు, మనువాదంపై అనేక వీడియోలు చేస్తున్న క్రమంలో తనపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు . తానను రక్షించేది రాజ్యాంగమేనని స్పష్టం చేశారు. ఎవరిని నొప్పి తగలకపోతే అది జర్నలిజమే కాదని చెప్పారు .జర్నలిజంలోకి అంబేద్కర్ వాదులు రావాలని జర్నలిజమే రాజ్యాంగాన్ని కాపాడుతుందని చెప్పారు. మూఢనమ్మకాల వ్యతిరేక వేదిక జాతీయ అధ్యక్షుడు డా.బైరి నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అభిమానులు ప్రచారకులుగా, కార్యకర్తలుగా మారాలన్నారు . మను ధర్మం మనుషుల మధ్య అసమానతలు సృష్టించిందని దానికి విరుగుడు రాజ్యాంగం అన్నారు. భీమ్ సేన వార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బహుజన కళామండలి వ్యవస్థాపకుడు ఉదయ భాస్కర్ , బీర రత్నకుమారి, కె.చిన్నారావు, జె . వి.ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-రేడియో మిర్చీ మహా గ్రీన్ మారథాన్

**(మేజర్ న్యూస్-విశాఖ కల్చరల్)**

నేడు విశాఖపట్నం బీచ్ రోడ్ లో పార్క్ హొటల్ పక్కన విఎంఆర్డిఏ పార్క్ సెంటర్ నుండి భారతీయ స్టేట్ బ్యాంక్ 6వ గ్రీన్ మారథాన్ రేడియో మిర్చి సహకారంతో ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ మహా గ్రీన్ మారథాన్ ర్యాలీలో స్టేట్ బ్యాంకు ఉద్యోగులతో పాటు నేవి మరియు మిగతా ఉద్యోగులు, ఇతర విశాఖ ప్రజలందరూ అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు కిలోమీటర్లు, పది కిలోమీటర్లు, 21 కిలోమీటర్లు అను మూడు విభాగాలు లో విజయవంతంగా పూర్తి చేసిన







క్రీడాకారులకు వయసుల వారి వివిధ కేటగిరీలలో మెమొంటోలతో పాటుగా నగదు బహుమతులు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 15000, రూ10000, రూ7000 చొప్పున్న ఇరవై మంది క్రీడాకారులకు అందించారు. స్టేట్ బ్యాంక్ విశాఖ డీజీఎం రాహుల్ సాంకృతియా అధ్యక్షతన ఏజీఎంలు అనిల్ కుమార్ రంగి, కె.మల్లికార్జున్, శ్రీనివాస్, కెవియస్న్ రాజు లు ప్రారంభించగా సుమారుగా 3200 మంది పాల్గొన్నారు. ఈ గ్రీన్ మారథన్ లో అన్ని వయసుల వారు పాల్గోనటం విశేషం

## "కళాభారతి కు భవన పూర్వ వైభవం"

### "దాతల దాతృత్వానికి ధన్యవాదాలు "

**(విశాఖ కల్చరల్ - మేజర్ న్యూస్)**



విశాఖ మ్యూజిక్ డాన్స్ అకాడమీ కళాభారతి స్థాపించి 40 సంవత్సరాలు అయిందని, పది సంవత్సరాల క్రితం అప్పటి పరిస్థితులు బట్టి కళాభారతిలో మార్పులు చేయడం జరిగిందని, అందుకనుగుణం గా సౌండ్ సిస్టం గాని మిగతా వాటిల్లో అధునాతనమైన మార్పులు రావడం వల ఆధునాకరించి మరో 10 సంవత్సరాలు సరిపోయేటట్టుగా కళాభారతి నిర్మాణ విషయాలలో ఆధునికరణ చేయడం జరిగిందని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేసారు. సదరు నిర్మాణ మార్పులకు ఆర్థికంగా సాయం చేసిన వారు దేవీ సీ ఫుడ్స్ పి. బ్రహ్మానందం, ఆర్.వి.ఆర్.ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఆర్. వెంకటేశ్వర రావు, ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ అధినేత మంతెన సత్యనారాయణ రాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ గార్లు చేసిన ఆర్థిక సహాయంతో చేసిన ఆధునీకరణ అంతా కొనసాగించడం జరిగిందని తెలిపారు . వీరందరూ సంపాదనమే కాకుండా సమాజానికి కూడా పనికొచ్చేటట్టుగా సహాయం అందిస్తున్న వీరికి కళాభారతి తరపున హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఇప్పుడు సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకం ఏ విధమైనటు వంటి కళలైనను అలాగే సినిమా పాటల కార్యక్రమం గాని, ఆర్కెస్ట్రాలు గాని, ఏదైనా సరే చేసుకునే విధంగా సౌండ్ సిస్టం ను ఆధునికరించారని అన్నారు . హాలు అద్దె ఏ విధంగాను పెంచకుండా సదుపాయాలన్నీ అందరికీ ఉచితంగా అందేటట్టుగా ప్రోత్సహించడమే కళాభారతి ముఖ్య ఉద్దేశం అని,ఈ సదుపాయాలన్నీ కూడా అందరికీ ఉచితంగానే అందజేస్తున్నామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం అన్నారు అధ్యక్ష కార్యదర్శులు.

## తీరు మార్చుకోండి..రౌడీ షీటర్లకు కు పెందుర్తి సీఐ వర్నింగ్..!

- **రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్**
- **సత్ప్రవర్తన తో ఉంటే మీతో ఫ్రెండ్లీ పోలీసింగ్**
- **లేనిపక్షంలో జైలు..అరదండలు**



**పెందుర్తి, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి పరిధిలోని ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ, రౌడీషీటర్లు,రౌడీ గ్యాంగ్ లపై పోలీసు శాఖ ప్రతి ఒక్కరి కదలికలను జాగ్రత్తగా పోలీసు నిఘా నిత్యం మీ వెనక నీడలా నిఘా వెంటాడుతోందని హెచ్చరించారు. ఎటువంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన పక్షంలో తీవ్ర చట్టపరమైన చర్యలు తప్పవని,ఇప్పటికే కొంతమంది వ్యక్తులను గుర్తించి మంచి ప్రవర్తనతో ఉండేందుకు కోర్టు ముందు బైండోవర్ చేయించినట్లు తెలిపారు. అలాగే, తాము ప్రవర్తన మార్చుకుని సమాజంలో ఒరవడికి అనుగుణంగా జీవిస్తున్న వారిని గుర్తించి, వారి రౌడీ షీట్లు రద్దు చేయించే దిశగా పై అధికారులకు నివేదిక పంపుతున్నట్లు తెలియజేశారు. గత తప్పిదాలను పక్కనపెట్టి కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని మంచిమార్గంలో సాగాలని,చట్టాన్ని గౌరవించి సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా మారాలని,పోలీసులు శత్రువులుగా కాక, ప్రజల భద్రత కోసం పనిచేసే మిత్రులుగా భావించాలని,అని హితవు పలికారు.